VISALAANDHRA Phone 5301 ఈ దినం Regd No. H. 201

విశాలాంధ్ర

"విశాలాంధ్ర" చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఎకౌంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	రు. 58-00
6 నెలలకు	22-00	29-00
3 నెలలకు	11-25	14-50
నెలకు	3-75	5-00

సంపుటి 19 సంచిక 237] విజయవాడ 19—11—1969 బుధవారం [6 పేజీలు 12 పై.

పౌలికేక సచిత్ర వార పత్రిక
ప్రతివారం 48 పేజీలు — దిదిప్రతి రు. 0-35
ప్రారంభ సంచిక డిశంబర్ మొదటివారం వెలువడుతుంది.
ప్రఖ్యాత రచయిత్రి శ్రీమతి అనందరావు రచించిన
"ప్రేమన్యాయం" సీరియల్ నవల ! ఈ సంచికనుంచే ప్రారంభమవుతుంది.
పౌలికేక
సోమాజిగూడ, హైదరాబాద్-4.
(KUCHI)

కాంగ్రెసు ప్రకటిత విధానాల అమలుకు కాలపరిమితి అవసరం

రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి. కి యంగ్‌టర్క్‌లు పంపిన పత్రంలో స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబరు 18

కాంగ్రెసు ఆమోదించిన విధానాల, కార్యక్రమాల అమలుకు కాలపరిమితిని నిర్ణయించాల్సిన ఆవశ్యకత ఉన్నదని శ్రీ చంద్రశేఖర్ నాయకత్వాన 5 గురు యంగ్‌టర్క్‌లు రాజకీయ పరిస్థితి, ప్రాథమిక సమస్యలపై నేడు విడుదల చేసిన పత్రంలో నొక్కి చెప్పారు.

5 వేల పదాలతో కూడిన ఈ పత్రాన్ని ఈ నెల 22,23 తేదీలలో ఢిల్లీలో జరిగే రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి. సమావేశం కన్వీనరుకు చర్చ నిమిత్తం పంపించారు.

ఈ పత్రంపై శ్రీ చంద్రశేఖర్‌తోపాటు శ్రీయుతులు మోహన్ ధారియా, కృష్ణకాంత్ ఆర్. కె. సిన్హా, వంద్రదిక్ యాదవేందు సంతకాలు చేశారు.

చేసిన వాగ్దానాలను పరిపూర్తి చేయడానికి కాలపరిమితి అవసరమని వారు తెలిపారు.

కాంగ్రెస్ నిర్మాణ స్వరూపాన్ని జీర్ణంగా క్రమబద్ధమైన మార్గంలో ఉంచాల్సిన అవసరముందని, తద్వారా స్పష్టమైన ఆలోచనను కలిగించడానికి, మన దృక్పథంలో నవ భారతాన్ని తీర్చి తీర్చిదిద్దే సూచన స్వరూపాన్ని బలపరచడం చేయడానికి కాంగ్రెసు సంస్థను ఉద్దీప్తమైన కేంద్రంగా పని చేయించాలని ఆ పత్రంలో ఉద్ఘాటించారు.

పెరుగుతున్న సామాజిక నవాళ్ళను ఎదుర్కొనడానికిగాను పురాతనమైన పరిపాలనా యంత్రాంగాన్ని మార్పు జేయాలని తెలిపారు.

మన సామాజిక ఆదర్శాలు, జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా పరిపాలన సిబ్బందిని సృష్టించాలని ఆ పత్రంలో తెలియజేశారు.

జాతీయ ఆర్థిక లక్ష్యాలను ఆ పత్రం పేర్కొన్నది.

1, ఆర్థికాధికార కేంద్రీకరణను నిరోధించడం, సమాజంలో ఆదాయం, సంపదల వ్యత్యాసాలను అంత ముందు పెరగడాన్ని నిరోధించడం, బలహీన వర్గాల జీవన పరిస్థితులను మెరుగు పర్చడంతో పాటు ఆర్థిక పెరుగుదల రేటును వేగంగా సాధించడం.

2 బలహీనమైన బలవంతుల ఆర్థికంగా దోపిడీ చేయడాన్ని తొలగించడానికిగాను ఉద్యోగులు - యజమాని, భూస్వామి - కౌలుదారు, కార్మికుడు - మేనేజ్‌మెంటు, రుణదాత-రుణగ్రహీత మధ్యనున్న అసమానమైన ఆర్థిక సంబంధాలలో మార్పు తీసుకురావాలి.

3, ప్రజాస్వామిక సోదరిజంపై పునర్నిర్మాణ నిమర్దవంతమైన మార్పు నాదానంగా ఉండే ఆర్థికకార్యక్రమాన్ని ప్రోత్సహించడం, కొత్తదాటిని స్థాపించడం జరగాలి.

బడ్జెట్ సమావేశంలోగా చండీఘర్‌పై నిర్ణయం

లోక్‌సభలో హోం మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 18

చండీఘర్ సమస్యపైనిర్ణయం చేసి, పార్లమెంటు బడ్జెట్ సమావేశం ముందే ప్రకటిస్తామని లోక్‌సభలో హోం మంత్రి శ్రీ చావన్ నేడు చెప్పారు.

జనసంఘం సభ్యులు కన్వర్ లాల్‌గుప్తా తదితరుల కాల్‌అటెన్షన్ తీర్మానానికి జవాబుగా ఒక ప్రకటనయిస్తూ ఈ విషయం తెలిపారు.

చావన్ ప్రకటన పూర్తి పాఠం యిలా వుంది:

1969 అక్టోబరు 27 న దర్శన్ సింగ్ ఫెరుమాన్ మరణించినందుకు ప్రధాన మంత్రి తీవ్రంగా విచారిస్తున్నది. ఆయన స్నేహితులు నిరసన దీక్ష విరమించేందుకు ప్రయత్నాలు చేసినా, ప్రధానికి అనేకమార్లు విజ్ఞప్తులు చేసినా ఆయన నిరాహార దీక్ష కొనసాగించారు. ఆయన జీవించి, యింకా పెద్ద ప్రయోజనాలకు పని చేస్తారనుకొన్న మా ఆశలు దురదృష్టవశాత్తు, మమ్మల్ని అలా పోయాయి.

పంజాబ్ రాష్ట్రానికి రాజధానిగా ఉపయోగపడుతుందని నిర్మించిన చండీఘర్ పంజాబ్, హరియానా ప్రభుత్వాలకు ఉపయోగపడాలన్న ప్రభుత్వ అభిప్రాయం సభ్యులందరికీ తెలుసు. ఈ ప్రయోజనం అరిచే పంజాబ్ పునర్వ్యవస్థీకరణ చట్టం క్రింద చండీఘర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారాలని కోరారు.

తరువాత పంజాబ్, హరియానాలు చేసిన డిమాండ్ యీ సమస్యకు అంగీకృత పరిష్కారం వెదకడానికి ప్రభుత్వం పలుదపాలు చేసిన ప్రయత్నాలు సభ్యులకు తెలుసు.

పథానిపై అవిశ్వాస తీర్మానానికి కొన్ని ప్రతిపక్షాలు తీవ్ర ప్రయత్నాలు చేశాయి. — వార్త

ఎంత ప్రయత్నించినా ఫలితం దక్కలేదు

By Agreement With Sankar's weekly

ముడినూనె దిగుమతిని జాతీయంచేయటం అవసరం

రాజ్యసభలో శ్రీ త్రిగుణసేన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 18

విదేశీ నూనెకంపెనీలను జాతీయం చేయడంకంటే ముడినూనె దిగుమతిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం చాలా అవసరమని కేంద్ర పెట్రోలియం, రసాయనాలమంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

విదేశీనూనె కంపెనీలైన కాల్-టెక్స్ ఇండియా లిమిటెడ్, ఎస్సోలను జాతీయం చేయాలని శ్రీయుతులు ఎ.జి. కులకర్ణి, కృష్ణకాంత్, నిరేన్ ఘోష్, భూపేష్‌గుప్తా, అర్జున్ అరోరా, ఇంకా పి.హరిదాసు డిమాండ్ చేశారు. ఆ మూడు కంపెనీలు ముడినూనెను అధికధరకు సరఫరా చేస్తున్నందున భారతదేశ విదేశీ మారక ద్రవ్యం హరించుకు పోతున్నదని వారు చెప్పారు. కనుక వాటిని జాతీయం చేయాలని కోరారు.

ముడినూనె ధరను తగ్గించేటట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని వారు విమర్శించారు.

డాక్టర్ త్రిగుణసేన్ మాట్లాడుతూ, "విదేశీ నూనెకంపెనీలను జాతీయం చేయడం బహుసులభం. నూనెబుద్ధి కర్మాగారాలను మనం జాతీయం చేయగలం. వారితో వున్న ఒప్పందాలను కూడా మార్పు చేయవచ్చు. నేను ఆ విషయమై న్యాయశాస్త్ర సలహాను తీసుకున్నాను. అయితే ముడినూనె దిగుమతిని జాతీయం చేయడమన్నది మౌలిక సమస్యగా వుంది. మనకు ముడినూనె లేనిపక్షంలో జాతీయం చేస్తామని బెదిరించవచ్చాం" అని చెప్పారు.

ఒక సభ్యుడు సూచించినట్లుగా జాతీయం చేస్తామని బెదిరించడంవలన ప్రయోజనముంటుందని తాను విశ్వసించుట లేదన్నారు. ఈ సమస్యను రెండు దృక్పథాల నుండి చూడాలి: (1) పరిశ్రమకు ముడిపదార్థాన్ని ఎక్కడ నుండి తేవాలి; (2) వినిమయదారుల ప్రయోజనాలు. ఈ రెండుఅంశాలు మన ఆలోచనలో అత్యంత ప్రధానంగా ఉండాలి. సరుకు ఉపయోగించుకొనే వారి ప్రయోజనాలను మనం చూడాలి సరకు సరఫరా గురించి మనకు అచ్చితమైన నమ్మకం లేనట్లయితేవారి అవసరాలను మనంతగ్గించరాదు. కాబట్టి మనం చాలా మెసలుతతో ముందుకు వెళ్లాలి" అని డాక్టర్ సేన్ చెప్పారు.

విదేశీ నూనెకంపెనీల నుండి దిగుమతి చేసుకుంటున్న ముడినూనె ధరలు అంతర్జాతీయ ధరల కంటే అధికంగా వున్నాయని, అంతకుముందు పెట్రోలియం, రసాయనాల డిప్యూటీమంత్రి డాక్టర్ డి. ఆర్. చావన్ అంగీకరించారు. అందువల్లనే మనం కుదుర్చుకున్న ఒప్పందాలను దృష్టిలో పెట్టుకొని ధరలను తగ్గించేటట్లు చేయడానికి ప్రతిపత్తిస్తున్నామని, ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. మన ప్రయత్నం సఫలం కానట్లయితే విదేశీ మారకద్రవ్యం వృథాకాకుండా వుండేందుకు ప్రత్యామ్నాయ మార్గం చూడవలసి వుంటుందన్నాడు.

1958 లో విదేశీ కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందంలో 25 సంవత్సరాలలోపు స్వాధీనం చేసుకోబోమని హామీ ఇచ్చిందని శ్రీ చావన్ చెప్పాడు.

చావన్ సమాధానాలకు సభ్యులు సంతృప్తి చెందకపోవడంతో డాక్టర్ త్రిగుణసేన్ జోక్యం చేసుకున్నారు.

తక్కువ ధరకు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా దిగుమతులు జరిపి తక్కువ కర్మాగారాలకు సరఫరా చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా అని శ్రీ సి. డి. పాండే ప్రశ్నించారు.

పెట్రోలియం పదార్థాలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో వుంచుకొని నూనె పరిశ్రమను జాతీయకరణను చూడాలని మంత్రి డాక్టర్ చావన్ అన్నారు.

ప్రభుత్వాధికారానికి సంబంధించినంత వరకు చిన్నచూపు చూడటమనే ప్రశ్నే లేదు

నూనె గుత్తాధిపతులు అవలోధాలు కలిగించినప్పటికీ లాభదాయకమైన ధరలకు ముడి నూనె దిగుమతులకు ఏర్పాట్లు చేసుకోవటానికే జాతీయకరణ చిట్టంకు దారి తీస్తుంది అని ఆయన చెప్పారు.

'కాంగ్రెస్-' 'ప్రతిపక్ష కాంగ్రెస్'

న్యూఢిల్లీ, నవంబరు 17

మాజీ డిప్యూటీ ప్రధాని శ్రీ మురార్జీ దేశాయి అధ్యక్షతన ఏర్పడిన సిండికేట్ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల గ్రూపును "ప్రతిపక్ష కాంగ్రెస్" అని, ఇందిరాగాంధీ నాయకత్వానగల కాంగ్రెస్‌సభ్యుల గ్రూపును "కాంగ్రెసు" అని ఇకమీదట వ్యవహరించటం జరుగుతుంది.

డాక్టర్ లంబుభాగ్ సింగ్ విన్న లోక్‌సభ స్పీకర్‌తో జరిపిన చర్చల తర్వాత ఈ అంగీకారం కుదిరింది.

లోక్‌సభలో ప్రతిపక్ష కాంగ్రెసుకు నేడు ప్రత్యేకంగా 60 స్థానాలు కేటాయించండినాయి.

స్పీకర్‌కు ఎడమ వైపున ప్రధాన ప్రతిపక్షం కూర్చునే స్థానంలో "ప్రతిపక్ష కాంగ్రెస్"కు సీట్లు యివ్వటంతో, ఇంతవరకు అక్కడ కూర్చుంటున్న స్వతంత్ర గ్రూపు ఆవరణకు జరగవలసి వచ్చింది. ఇతర ప్రతిపక్ష సభ్యుల స్థానాలు కూడా మార్చబడినాయి.

తనసీటును మరొక సభ్యుడు ఆక్రమించుకున్నారని డి. యం. కె. సభ్యులు శ్రీ వి. కృష్ణమూర్తి స్పీకర్‌కు విన్నవించుగా స్పీకర్‌సీట్ల మార్పిడి గురించి చెప్పారు.

ఆదాయవ్యత్యాసాల తగ్గింపుకు చర్యలు

అవసరమని రాజ్యసభలో పలువురి డిమాండ్

న్యూఢిల్లీ, నవంబరు 18

అన్నిస్థాయిలలోనూ ఆదాయంలో వ్యత్యాసాలు తగ్గింపుకు తీవ్రమైనచర్య తీసుకోవాలని నేటి రాజ్యసభలో పలువురు సభ్యులు డిమాండ్ చేశారు.

కంపెనీల మేనేజింగ్ వ్యక్తులఆదాయంపై పరిమితి విధిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ పి. డి. మణి ప్రతిపాదించిన నామవానతీర్మానంపై ప్రసంగిస్తూ పై డిమాండ్ చేశారు.

రాష్ట్రపతికన్న ఎవరికీ ఎక్కువ వేతనం ముట్టకూడదని కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు.

ఎగ్రిక్ లిమిటెడ్ కంపెనీలు లేదా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లు, డైరెక్టర్లపై ప్రభుత్వం విధించిన గరిష్ట పరిమితి విధించినప్పటికీ వారికి మనావికి రు. 11 వేలు ముట్టుతాయని. ఇది పోషణకాన్ని హామీపడిన మాత్రలు చేయదేనని ఆయన చెప్పారు.

అంతకుముందు పారిశ్రామికాభివృద్ధి పట్టి మంత్రి శ్రీరమణారెడ్డి ఒక ప్రకటనచేస్తూ వేతనాలపై గరిష్ట పరిమితి విధించారు రు. 1.80 లక్షల నుంచి రు. 1.35 లక్షలకు తగ్గించడం జరిగిందని, వారికి ఇచ్చే సౌకర్యాలుగాక కమిషన్, నిర్ణీతమైన భత్యాలు లేవు ఉంటాయని తెలిపారు.

రాజ్యాంగంలో పొందుపరచిన ప్రభుత్వ విధానం, ఆదేశిక సూత్రాలకు సంబంధించి సామాజిక ఆర్థిక దర్శనగా గరిష్ట పరిమితిని గురించి పరిశీలించడం అవసరమైందని ఆయన అన్నారు.

సౌకర్యాల విలువపై కూడా పెట్టు మొదటిగా పరిమితి విధించడం జరిగిందని. మొత్తం వేతనంలో లేదా కమిషన్‌లో 3 వ వంతు ఉండాలని, లేదా రు. 30 వేలు ఉండాలని. అందులో దేని తక్కువైతే దానిని ఎంచుకోవాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు.

సమగ్ర ఆదాయ విధానంపై శ్రీ మణి

[మిగతా 2 వ పేజీలో]

జగ్‌జీవన్‌రామ్ ఆదాయపు పన్ను సమస్య

రాజ్యసభలో రగడ

న్యూఢిల్లీ, నవంబరు 18

ఆదాయపు పన్ను వివరాలను తెలియచేయని కేంద్రఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌పై పెనాల్టీ ఏమీ విధించలేదని ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. సి. సేఠీ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఎందుకు పెనాల్టీ విధించలేదని ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించడంతో రగడ ప్రారంభం అయినది.

పెనాల్టీ విధించని కేసు యిది ఒక్కటే కాదని శ్రీ సేఠీ జవాబు చెప్పారు.

జగ్‌జీవన్‌రామ్ కేసు విషయంలో పెనాల్టీ విధించనవసరంలేదని. ఆదాయపు పన్ను అధికారులుచేసిన నిర్ణయం తుది నిర్ణయం అనీ దానిపై ఏ కోర్టులోనూ అపీల్ చేయలేమని మంత్రి అన్నారు.

జగ్‌జీవన్‌రామ్ ఆదాయపు పన్ను సమస్యపై చర్చ జరగాలని సిండికేటు కాంగ్రెస్ సభ్యులతో సహా ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు.

కేంద్రమంత్రి పట్ల యెలాంటి పక్షపాతం చూపించదనీ, చట్టప్రకారం చర్యలు తీసుకొంటామని సేఠీ అన్నారు.

కొత్తగా ప్రారంభం అయిన యీ విప్లవంలో మంత్రులనే ప్రత్యేకంగాచూస్తారా లేక పొరుగువారినీ యీ పొరపాటు కర్పిస్తారా అని డాక్టర్ భాయిమహావీర్ ప్రశ్నించారు.

కేంద్ర మంత్రిపట్ల యెలాంటి పక్షపాతం చూపించదని మంత్రి అన్నారు.

చిన్నకార్లపథకంపై త్వరలో నిర్ణయం

లోక్‌సభలో పరిశ్రమల మంత్రి హామీ: ప్రభుత్వ జాప్యానికి సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 18

చిన్నకార్ల తయారీ ప్రతిపాదన, కేంద్ర మంత్రివర్గం ముందున్నదనీ, పరిశీలించి తుదినిర్ణయం చేస్తామని నేడు లోక్‌సభలో పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫకృద్దీన్‌అలీ అహమ్మద్ చెప్పారు.

ఈ విషయమై అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానం చెబుతూ ప్రణాళికా సంఘం విధించిన ప్రణాళికా వ్యయపరిమితి ప్రకారం చిన్నకార్ల తయారీకి 15 కోట్ల రూపాయలు అవుతుందని సిఫార్సు చేసిందని అన్నారు. అయితే విదేశ కొరత మూలంగా యీ సిఫార్సులను ప్రణాళికా సంఘం అంగీకరించలేదని చెప్పారు. అందువల్ల ఈ విషయం మంత్రివర్గానికి నివేదించబడిందని అన్నారు.

ఒక కారు తయారుచేసేందుకు 10 వేల రూపాయలు ఖర్చు అవుతుందని వివిధ కంపెనీలు పంపిన ప్రతిపాదనలు ప్రభుత్వం ముందున్నాయని చెప్పారు.

కారు అమ్మకం ధర ప్రస్తుత మార్కెట్టు ధరకు 5 గాని లేక 6 వేల రూపాయలు తగ్గవచ్చునని కంపెనీలు తెలిపాయని అన్నారు. మొత్తం 27 కోట్ల రూపాయలు కావలసి వుంటుందని చెప్పారు.

డి. యం. కె. సభ్యులు శ్రీ వి. కృష్ణమూర్తి, యీ కార్ల ఎత్తకంపై దాస్యం చేస్తున్నందుకు విమర్శించారు. పరిణామంగా కార్లధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు.

కార్ల తయారీ సంస్థలను జాతీయం చేయాలన్న ప్రతిపాదన పరిశీలనలో వుందా అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ అలాంటి పనేమీ లేదనిమంత్రి అన్నారు.

సిండికేట్ సభ్యులు శ్రీ యస్. సి. ఏ. నాయుడు, ప్రభుత్వ జాప్యాన్ని విమర్శించారు.

ఒకే రకమైన కార్లు తయారు చేయడానికి వీలుగా లైసెన్సులు పొందడానికి సాధారణ ప్రజానీకాన్ని ఎలపడుతున్నారా అని ప్రశ్నించారు.

మంత్రి జవాబు చెప్పలేదు.

రాజభరణాలరద్దు వాయిదా: ప్రత్యేకసౌకర్యాల తొలగింపు

ఢిల్లీ ఎ. ఐ. సి. సి. లో ప్రధాని ప్రకటించనున్నట్లు సూచన

(విశాలాంధ్ర విలేకరి)

న్యూఢిల్లీ, నవంబరు 18

రాజ్యాంగ ఇబ్బందులవలన రాజభరణాల రద్దు సమస్యను వాయిదా వేయవచ్చునని, మాజీ రాజాల ప్రత్యేక సౌకర్యాలను తొలగించవచ్చునని తెలుస్తున్నది.

ఈ మేరకు ఈ వారాంతంలో ఢిల్లీలో జరగనున్న ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఒక ప్రకటన చేయవచ్చునని యిక్కడ భావిస్తున్నారు.

మాజీ రాజాల సంఘం కన్వీనరు బరోడా మహారాజు ఇటీవల ప్రధానితో జరిపిన చర్చలలో ఈ విషయంలో సహకరిస్తానని చెప్పినట్లు తెలుస్తున్నది. సిండికేటుకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో శ్రీమతి ఇందిరా గాంధీని బరోడా మహారాజు బలపరుస్తున్నారు.

విశాలమైన పరిధిని సూచించే విధాన ప్రకటనను రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రధాని విడుదల చేయవచ్చును.

రు. 5 లక్షలకు మించిన పట్టణ ఆస్తులు, పట్టణేతర ప్రాంతాలపై గరిష్ట పరిమితిని విధించే పథకం ఈ పరిధిలోకి వస్తుంది.

దిగుమతివాణిజ్యాన్ని క్రమంగా స్వాధీనం చేసుకొనే విధానాన్ని కూడ ప్రకటించవచ్చును.

సిండికేటు వర్గం చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 18

సిండికేటువర్గం నాయకులు శ్రీ యస్. నిజలింగప్ప నేతృత్వంలో తన సహచరులతో 20 నిముషాలపాటు చర్చలు జరిపారు.

ఈ సమావేశానికి శ్రీయుతులు సంజీవ రెడ్డి, యస్. కె. పాటిల్, కె. కామరాజ్, అతుల్యోఘోషులు హాజరయ్యారు.

నిన్న లోక్‌సభలో వాయిదా తీర్మానం ఓటమి పొందిన పరిస్థితిని ఈ సమావేశంలో సమీక్షించినట్లు విశ్వసిస్తున్నారు.

అనంతపురంలో విద్యార్థులపై లాఠీఛార్జి

అనంతపురం, నవంబరు 18

గత శనివారం నుంచి స్థానిక ఆర్ట్సు కళాశాల విద్యార్థులు పరీక్ష విధానంలో మార్పు రావాలని సమ్మె చేస్తున్నారు.

నేడు సమ్మె చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేశారు. మొదటి షిఫ్టులో కళాశాలకు విద్యార్థులెవ్వరూ హాజరు కాలేదు. రెండవ షిఫ్టులో హాజరయ్యారు.

రాష్ట్రపతికి డాక్టరేట్ బిరుదు

మధురై నవంబరు 18

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి మధురై విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో నేడు డాక్టరేటు బిరుదుయిచ్చారు.

ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్-చాన్సలర్ టి. సి. మీనాక్షి సుందరం శ్రీ గిరి గుణగణాలను ప్రస్తుతించారు.

ఆయన వ్యక్తిత్వం, శీలం, దేశభక్తి, సేవ, త్యాగాలను పరిగణనలోనికి తీసుకుంటే శ్రీ గిరి భారతదేశ ఉత్తమ నాయకులలో ఒకరని అన్నారు.

ప్రదేశ్‌కమ్యూనిస్టుసమితి, కార్యవర్గ సమావేశాలు

హైదరాబాదు, నవంబరు 17

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ఈ క్రింది వివరాలు తెలియచేస్తున్నారు:

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశము డిసెంబరు 8, 9 తేదీలలో హైదరాబాదులో జరుగుతుంది. సమావేశం ఉదయం 9 గంటలకు ప్రారంభమౌతుంది. మొదటి రోజున రాజకీయ రిపోర్టు యివ్వబడుతుంది గనుక సభ్యులు సకాలంలో హాజరు కావాలని శ్రీ రాజశేఖరరెడ్డి కోరుచున్నారు.

ఎజెండా:

1. రాజకీయ పరిస్థితిపై రిపోర్టు - చర్చ
2. బంజరు భూముల సమీక్ష
3. నిర్మాణ పరిస్థితిపై నివేదిక - తక్షణ కర్తవ్యాలు
4. ఇతరములు

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం హైదరాబాదులో డిసెంబరు 10 నుండి 14 వరకు జరుగుతుంది. సమావేశం 10 వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభమౌతుంది. మొదటి రోజున రాజకీయ రిపోర్టు యివ్వబడుతుంది గనుక సభ్యులు సకాలంలో హాజరు కావాలని శ్రీ రాజశేఖరరెడ్డి కోరుచున్నారు.

ఎజెండా:

1. రాజకీయ పరిస్థితిపై రిపోర్టు - చర్చ
2. బంజరు భూముల సమీక్ష
3. నిర్మాణ పరిస్థితిపై నివేదిక - తక్షణ కర్తవ్యాలు
4. ఇతరములు

రబ్బరుతోటలుగల ప్రభుత్వ భూములకు శాశ్వత పట్టాలు

కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ వెల్లడి

తిరువనంతపురం, నవంబరు 18

రబ్బరు తోటలు వేయబడిన ప్రభుత్వ భూములన్నింటికి శాశ్వత పట్టాలు యివ్వాలని కేరళ ప్రభుత్వం నిర్ణయించింది.

విద్యాధికులు నిరుద్యోగాన్ని తొలగించేందుకు 1800 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పథకం తయారుచేసింది. ప్రభుత్వ భూములను రబ్బరు తోటల ఉత్పత్తికి ఇచ్చివేసింది

ఈ పథకంక్రింద 1856 మందికి రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఒక్కొక్కరికి మూడున్నర ఎకరాలు కేటాయించింది.

పట్టాలు పొందేవారు, ఎకరానికి రు. 40 నుండి రు. 250 వరకు భూ సారాన్నిబట్టి ప్రభుత్వానికి చెల్లించవలసి వుంటుందని ముఖ్యమంత్రి శ్రీ అచ్యుత మీనన్ నేడు యిక్కడ అన్నారు.

ప్రభుత్వ భూముల్లో రబ్బరు ఉత్పత్తిచేసే వారు ఎక్కువగా కానందువల్ల వారికి రబ్బరు బోర్డు నుండి అప్పులు లభించటం లేదని, పట్టాలు యివ్వటం మూలంగా రబ్బరు తోటల పథకం క్రింద రైతులకు అప్పులు లభిస్తాయని శ్రీ మీనన్ అన్నారు.

పబ్లిక్ రంగంలో స్కూటర్ ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, నవంబరు 18

దేశంలో స్కూట్లు డిమాండ్ 1973-74 నాటికి 2 లక్షలకు పెరుగుతుందని కాబట్టి నాలుగ్గ పారిశ్రామికాభివృద్ధిమంత్రి శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఈ పెరిగే డిమాండును అందుకునేందుకు సాలీనా 50వేల స్కూటర్లను ఉత్పత్తిచేసే కర్మాగార ఫ్యాక్టరీని ప్రభుత్వరంగంలో నెలకొల్పే దరఖాస్తులు శ్రీ కె. లక్ష్మణ్ ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

తమ ఉత్పత్తిని విస్తరించేందుకు ప్రస్తుత యూనిట్లనుండి దరఖాస్తులు కోరామని శ్రీ ఎస్. కె. తపూరియా ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

పట్టణ ఆస్తులపై గరిష్ట పరిమితి

ప్రధానమంత్రి సమీక్షా సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 18

పట్టణ ఆస్తులపై గరిష్ట పరిమితి విధించే సమస్యపై జరుగుతున్న పరిశీలన దాదాపు పూర్తి అవుతుందో నిర్ణయం చేస్తారో స్పష్టంగా చెప్పలేనని ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. సి. సేఠీ నేడు రాజ్యసభలో తెలిపారు. శ్రీ చిత్తబాసు, ప్రధానులు యీ విషయమై అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం చెప్పారు.

140-306 ఓట్లతో రాబర్ట్ వాయిదా తీర్మానం ఓటమి

న్యూఢిల్లీ, నవంబరు 17

రాబర్ట్ సభలో పాల్గొన్నందువలన భారత విదేశాంగ విధానం వైఫల్యం చెందిందని, అందుకు ప్రభుత్వాన్ని అభిశంసించాలంటూ నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానం 140-306 ఓట్లతో వీగిపోయింది.

కాంగ్రెస్‌పార్టీ చేసిన అనంతరం లోక్‌సభలో జరిగిన బలాబలాల ప్రదర్శనలో 166 ఓట్ల మెజారిటీతో ఇందిరాగాంధి ప్రభుత్వం ఈ అభిశంసన తీర్మానాన్ని ఓడించగలిగింది.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పీలూమోడి ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానంపై 14 గంటలపాటు చర్చ జరిగిన అనంతరం ఓటింగ్ జరిపారు.

రాత్రి 9.40 గం॥ లకు శ్రీ పీలూమోడి ఓటింగ్ జరగాలని పట్టుబట్టారు. అప్పుడు ఓటింగ్ లేకుండా తీర్మానానికి అనుకూలంగా 140 ఓట్లు వ్యతిరేకంగా 306 ఓట్లు వచ్చాయి. ఈ తీర్మానాన్ని స్వతంత్ర, సంసంధ్య, సిండికేటు మరియు గట్టిగా దరి పరిపాయి.

ఉభయ కమ్యూనిస్టుపార్టీలను మినహాయించినప్పటికీనూ ఇండిపెండెంట్లు యితరవర్గాల సహకారంతో ప్రభుత్వానికి మెజారిటీ మద్దతు లభించింది. సభలో 448 మంది సభ్యులలో కమ్యూనిస్టులను మినహాయించి 268 మంది సభ్యులు ప్రభుత్వాన్ని బలపరిచి ఓటుచేశారు. యిద్దరు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

ఓటింగ్ పరిణామాలుచూస్తే సిండికేటు ఆశలన్నీ అడియాసలయ్యాయి.

దినేష్‌సింగ్ సమాధానం

దర్బరు విదేశాంగ వ్యవహారాలమంత్రి శ్రీ దినేష్‌సింగ్ సమాధానమిస్తూ రాబర్ట్ ఇస్లామిక్ సమావేశానికి హాజరవ్వాలని ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం నెహ్రూ విదేశాంగ విధానానికి భిన్నంగా ఏమీలేదని అన్నారు. నెహ్రూకాలంలో 1955 లోనే ఈ సమస్యను పూర్తిగా పరిశీలించడం జరిగింది. మత పరమైన సమావేశాలలో మామూలుగా భారతదేశం పాల్గొనరాదని నిర్ణయించడం జరిగిందని శ్రీ సింగ్ తెలియచేశారు. మతం పేరు క్రింద రాజకీయ సమావేశాలు జరిగితే భారతదేశం తప్పకుండా అందులో పాల్గొనవలసి వున్నదని ఆయన అన్నారు.

రాబర్ట్ సమావేశంలో ప్రభుత్వం పాల్గొనటం, పశ్చిమానియా సమస్యపై భారత్ వైఖరిలో భాగమేనని ఆయన పేర్కొన్నారు. అందువలన మంత్రివర్గం పరిశీలించవలసిన పని లేకపోయిందని తెలియ చేశారు.

ఇజ్రాయిల్‌పట్ల భారత్ విధానాన్ని శ్రీ దినేష్‌సింగ్ పునరుద్ఘాటించారు. ఇజ్రాయిల్ పశ్చిమానియా విధానాన్ని ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని, దాని దురాక్రమణ విధానాలను ఖండిస్తుందని అన్నారు.

అటువంటి సమావేశాలకు హాజరవటంపై 1955 లో నెహ్రూ చేసిన నోటును బయట పెట్టేందుకు శ్రీ సింగ్ నిరాకరించారు.

దర్బరులో పాల్గొన్న శ్రీ జె. బి. కృపలానీ (ఇండిపెండెంట్) మాట్లాడుతూ రాబర్ట్ సమావేశం మతపరమైనదనిలేదన్నారు. భారతదేశం ఆ సమావేశంలో పాల్గొనవలసిన పనిలేదని అయన పేర్కొన్నారు.

దర్బరులో పాల్గొన్న పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించారు. రాబర్ట్‌లో వున్న సమయంలో మామూలు మర్యాద కూడా తాను పాటించలేదని వచ్చినవార్తలను శ్రీఅహ్మద్ ప్రశ్నించారు.

శ్రీ దినేష్‌సింగ్, శ్రీ అహ్మద్‌ల సమాధానంతో సంతృప్తి చెందని శ్రీ పీలూమోడి ఓటింగ్ జరగాలని పట్టుబట్టారు. ప్రభుత్వ విదేశాంగ విధానం వైఫల్యం చెందిందని అయన అన్నారు.

అధ్యక్షస్థానంలో వున్న శ్రీ వాసుదేవ నాయర్ ఓటింగ్‌కు అనుమతించారు.

డాంగే ప్రసంగం

జనసంఘ్, సిండికేటులతో కలసి అవిశ్వాసాన్ని బలపరిచి తమ నిజరూపం చాటుకొనాలనే ఉద్దేశంతోనే స్వతంత్రపార్టీ తీర్మానాన్ని ప్రవేశపెట్టటం జరిగిందని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ ఎస్. ఎ. డాంగే అన్నారు. ఇటువంటి పరిస్థితిలో తమపార్టీ ఈ సమస్యపై ప్రభుత్వాన్ని బలపరుస్తుందని తెలియ చేశారు.

ప్రస్తుతప్రభుత్వం అధికారంలో వుండాలంటే దానికి వాంఛ కానప్పటికీ, దాని స్థానంలో వచ్చి అధికారం నిర్లక్ష్యం కలిగించలేనన్నారు. వాస్తవానికి తీర్మానం దేశంలో మతతత్వశక్తులను ప్రోత్సహిస్తుంది.

బయటనుండి భారతదేశాన్ని బహిష్కరించిన మెజారిటీలాను కాని, లేక మరొకరిని కాని అభిశంసించాలి. కాని విదేశాంగ మంత్రినో లేక మరొక మంత్రినో కాదని ఆయన అన్నారు. విదేశాంగ విధానాన్ని విమర్శించాలని పోయినవారు యితర సమస్యలను రేగుకొనవలసి వుందని ఆయన అన్నారు.

జాతీయ ప్రతిష్ట ఈ సమస్యలో యిమిడి వున్నదని శ్రీ అశోక్ మెహతా పేర్కొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, భారత్ - చ్యూదాల మధ్య వాణిజ్యాన్ని అమెరికా వ్యతిరేకించినప్పుడు, భారతదేశం యాభై జర్మన్ నీనిగుర్రాలను బర్మాకు అమ్మనీ వ్యతిరేకించినప్పుడు, హనోయ్‌లో బాంబు స్థావరాలు పెంచటానికి అమెరికా ప్రయత్నించినప్పుడు, వీటన్నింటిని భారత్ అంగీకరించినప్పుడు భారత్ ప్రతిష్ట ఏమైనాయోయిందని శ్రీ డాంగే శ్రీమెహతాను ప్రశ్నించారు. విదేశాంగ విధానంపై విమర్శించేందుకు ఈ విషయాలను ఎందుకు ఎన్నుకోలేకపోయారని అయన ప్రశ్నించారు.

అమెరికా గోధుమలకొరకు అమెరికా వెళ్ళిన శ్రీ మెహతా నుండి ప్రభుత్వం తాలీకు ప్రతిష్టత గురించి ఏమీ నేర్చుకోవలసిన పనిలేకపోయిందని శ్రీ డాంగే అన్నారు.

యు. పి. కి చెందిన కాంగ్రెసు సభ్యులు శ్రీ ఆర్. నిర్జా మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు స్వాతంత్ర్యాన్ని, వలసవాదులు ఎత్తుల్లో వర్ణించారు. ప్రపంచ అభ్యుదయ ప్రవాహంనుండి భారతదేశాన్ని వేరుచేసేందుకు స్వతంత్ర, సిండికేటు, జనసంఘ్‌పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆయన విమర్శించారు.

అశోక్ మెహతా

సిండికేటు మరియు ప్రముఖులలో ఒకరైన శ్రీ అశోక్ మెహతా మాట్లాడుతూ రాబర్ట్ సమావేశంలో భారతదేశం పాల్గొనటం చాలా పెద్ద తప్పు అని అన్నారు. ప్రభుత్వం ఈ తప్పును అంగీకరించాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం దేశ ప్రతిష్టను భంగం కలిగించిందని ఆయన అన్నారు.

రాబర్ట్ సమావేశంలో భారతదేశం పాల్గొనటాన్ని పండిట్ కిషన్ సింగ్ (కాం) బలపరిచారు.

తరువాత జనసంఘ్ నాయకుడు శ్రీ వాజ్‌పాయ్ మాట్లాడుతూ రాబర్ట్ సమస్య జాతీయ అవమానాన్ని పేర్కొన్నారు. యిందుకు గాను క్షమాపణ చెప్పుకునే బదులు ప్రభుత్వం గాయంపై మరింతగా కారం చల్లుతున్నదని అన్నారు.

భారత విదేశాంగ విధాన సంప్రదాయాలకే ప్రభుత్వ నిర్ణయం విరుద్ధమని, మత లౌకిక రాజ్యాంగ వ్యవస్థ సిద్ధాంతానికి యిది వ్యతిరేకమని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

తరువాత డి. యం. కె సభ్యుడు శ్రీ కె. మనోహరన్ మాట్లాడుతూ మంత్రి శ్రీ అహ్మద్ ప్రసంగం విన్న తరువాత రాబర్ట్‌లో దౌత్య సంబంధమైన గొడవ జరిగిందని తాను భావిస్తున్నానని అన్నారు.

సమావేశ రికార్డులు చూస్తే భారత ప్రతినిధివర్గాన్ని హృదయపూర్వకంగా ఆహ్వానించినట్లు వున్నదని అన్నారు.

కొన్ని రాజకీయపార్టీలు, వ్యక్తులు రాబర్ట్ సమస్యను ప్రభుత్వంపై రాజకీయదాడి చేసేందుకు ఆయుధంగా ఉపయోగించుకోవటం విచారకరమని శ్రీమనోహరన్ పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాలకు మత సామరస్యాన్ని త్యాగం చేయరాదని ఆయన అన్నారు.

శ్రీమతి గాంధి ప్రభుత్వానికి తమపార్టీ మరకులతోకూడిన మద్దతు యిస్తుందని ఆయన తెలియచేశారు.

స్వార్థపరవర్గాలు, సామ్రాజ్యవాదులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సిండికేటు బంధిపోటులనుండి విడివడేందుకు శ్రీమతి గాంధికి ధైర్యం, సాహసం వున్నాయని ఆయన అన్నారు.

డాక్టర్ రామసుబాగ్ సింగ్ : మరకులు లేకుండా మద్దతు యివ్వండి.

డి. యం. కె. వైఖరి

మనోహరన్ : మీరు నా రాజకీయ గురువులు కాదు.

రాబర్ట్ సమస్యపైప్రభుత్వాన్ని పడగొట్టాలని ఏ పార్టీ అయినా భావిస్తే సోషలిస్టు ప్రభుత్వాన్ని పడగొట్టినట్లేనని అయన అన్నారు.

తరువాత శ్రీ చంద్రజిత్ యాదవ్ మాట్లాడుతూ, కొన్ని పార్టీలు ఈ సమస్యను రాజకీయ ఆయుధంగా ఉపయోగించుకోవటం విచారకరమని అన్నారు.

ఎజెండాను పరిశీలించకుండా రాబర్ట్ సమావేశం ఇస్లామిక్ సమావేశంగా తీసుకోరాదని శ్రీ జి. జి. స్వేర (ఇండిపెండెంట్) అన్నారు. బక్షీ గులాం అహ్మద్ (మాజీ కాశ్మీర్ ముఖ్యమంత్రి) మాట్లాడుతూ భారతదేశం సమావేశానికి హాజరైతే పాకిస్తాన్‌కు మంచి అవకాశం దొరకేదని అన్నారు.

భారత విదేశాంగ విధాన సంప్రదాయాలకే ప్రభుత్వ నిర్ణయం విరుద్ధమని, మత లౌకిక రాజ్యాంగ వ్యవస్థ సిద్ధాంతానికి యిది వ్యతిరేకమని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

తరువాత డి. యం. కె సభ్యుడు శ్రీ కె. మనోహరన్ మాట్లాడుతూ మంత్రి శ్రీ అహ్మద్ ప్రసంగం విన్న తరువాత రాబర్ట్‌లో దౌత్య సంబంధమైన గొడవ జరిగిందని తాను భావిస్తున్నానని అన్నారు.

సమావేశ రికార్డులు చూస్తే భారత ప్రతినిధివర్గాన్ని హృదయపూర్వకంగా ఆహ్వానించినట్లు వున్నదని అన్నారు.

కొన్ని రాజకీయపార్టీలు, వ్యక్తులు రాబర్ట్ సమస్యను ప్రభుత్వంపై రాజకీయదాడి చేసేందుకు ఆయుధంగా ఉపయోగించుకోవటం విచారకరమని శ్రీమనోహరన్ పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాలకు మత సామరస్యాన్ని త్యాగం చేయరాదని ఆయన అన్నారు.

శ్రీమతి గాంధి ప్రభుత్వానికి తమపార్టీ మరకులతోకూడిన మద్దతు యిస్తుందని ఆయన తెలియచేశారు.

స్వార్థపరవర్గాలు, సామ్రాజ్యవాదులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సిండికేటు బందిపోటులనుండి విడివడేందుకు శ్రీమతి గాంధికి ధైర్యం, సాహసం వున్నాయని ఆయన అన్నారు.

డాక్టర్ రామసుబాగ్ సింగ్ : మరకులు లేకుండా మద్దతు యివ్వండి.

డి. యం. కె. వైఖరి

మనోహరన్ : మీరు నా రాజకీయ గురువులు కాదు.

రాబర్ట్ సమస్యపైప్రభుత్వాన్ని పడగొట్టాలని ఏ పార్టీ అయినా భావిస్తే సోషలిస్టు ప్రభుత్వాన్ని పడగొట్టినట్లేనని అయన అన్నారు.

తరువాత శ్రీ చంద్రజిత్ యాదవ్ మాట్లాడుతూ, కొన్ని పార్టీలు ఈ సమస్యను రాజకీయ ఆయుధంగా ఉపయోగించుకోవటం విచారకరమని అన్నారు.

ఎజెండాను పరిశీలించకుండా రాబర్ట్ సమావేశం ఇస్లామిక్ సమావేశంగా తీసుకోరాదని శ్రీ జి. జి. స్వేర (ఇండిపెండెంట్) అన్నారు. బక్షీ గులాం అహ్మద్ (మాజీ కాశ్మీర్ ముఖ్యమంత్రి) మాట్లాడుతూ భారతదేశం సమావేశానికి హాజరైతే పాకిస్తాన్‌కు మంచి అవకాశం దొరకేదని అన్నారు.

స్వతంత్ర పార్టీకి గల 42 మందిలో నలుగురు సభకు హాజరుకాలేదు. ముగ్గురు అధికారకాంగ్రెస్‌లో చేరిపోయారు. మిగతా 35 మందిమాత్రం తమ నాయకత్వం జారీచేసిన ఆదేశం ప్రకారం ఓటు చేశారని స్వతంత్రపార్టీ తెలుపుతోంది.

పి. ఎస్. పి కి చెందిన 17 మందిలో హాజరైన 12 మంది తీర్మానానికి ఓటుచేశారని శ్రీ సురేంద్ర ద్వివేది తెలిపారు.

స్వేచ్ఛా ఓటింగ్

యస్. యస్. పి. మాత్రం తమ సభ్యులకు స్వేచ్ఛాఓటింగ్‌కు అనుమతించింది. ఫలితంగా 17 మందిలో 12 మంది తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశారు. 5 గురు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

ఈ విధంగా జనసంఘ్, స్వతంత్ర, పి. ఎస్. పి. ఎస్. ఎస్. పి. సభ్యుల మొత్తం ఓట్లు 88. పి. కె. డి. సభ్యులు 12 మంది. ఎటూ సంబంధం పెట్టుకోని సభ్యులు 48 మంది వీరంతా తీర్మానానికి అనుకూలంగా ఓటు చేసినట్లు భావించినప్పటికీ కాంగ్రెస్ నుండి చీలిపోయిన వారి సంఖ్య 52 కన్నా మించదు.

కనీసం పి. కె. డి. సభ్యుల్లో ముగ్గురు, ఇండిపెండెంట్లు ముగ్గురు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేసినట్లు కొందరు ప్రతిపక్ష నాయకులు గట్టిగా భావిస్తున్నారు. ఒకవేళ యిదే విషమైన పక్షంలో కాంగ్రెస్‌నుండి చీలిపోయినవారి సంఖ్య 46 కు తగ్గుతుంది.

రాబర్ట్ సమస్యపై లోక్‌సభలో ఓటింగ్ సరళి

న్యూఢిల్లీ, నవంబరు 17

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాబర్ట్ సమస్యపై కొత్తగా ప్రతిపాదించిన వాయిదా తీర్మానం మోరారజీయం పొందటంతో శ్రీమతి ఇందిరాగాంధీపై దాడిచేసే దందుకున్న పార్లమెంటు సభ్యులకు అశాభంగం కల్గింది.

పార్లమెంటులో ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఓట్లు 48 ఉన్నాయి

లోక్‌సభలో జరిగిన ఓటింగ్ సరళిపట్ల మరో విషయం వ్యక్తమైంది.

తమిళనాడు లోక్‌సభలో 65 మంది సభ్యులు వున్నారని నిన్నటివరకు చెప్పుకున్న సిండికేట్ ముఠాకు 52 మంది సభ్యులకన్నా ఎక్కువ లేరు. తమ గ్రూపునుండి 57 మంది వాయిదా తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశారని సిండికేట్ ప్రతినిధి ఒకరు ప్రచారం చేస్తున్నారు.

అసలు కిటాయకమైన మూడవ వివరణ చేపిటంటే ఓటింగ్‌లో 72 మంది సభ్యులు పాల్గొనలేదు. ఇందులో కొందరు ప్రతిపక్షాలకు చెందిన సభ్యులేగాక అధికార, ప్రతిపక్ష కాంగ్రెసులకు చెందినవారు కూడా వున్నారు.

వీరంతా తీర్మానానికి అనుకూలంగా ఓటు చేసినప్పటికీ అధికారిక మెజారిటీతో తీర్మానం ఓడిపోయివుండేది.

తమ పార్టీకి చెందిన 31 మంది సభ్యుల్లో హాజరైన 29 మంది తీర్మానానికి అనుకూలంగా ఓటుచేశారని జనసంఘ్ వర్గాలవారు చెప్పుకుంటున్నారు.

స్వతంత్ర పార్టీకి గల 42 మందిలో నలుగురు సభకు హాజరుకాలేదు. ముగ్గురు అధికారకాంగ్రెస్‌లో చేరిపోయారు. మిగతా 35 మందిమాత్రం తమ నాయకత్వం జారీచేసిన ఆదేశం ప్రకారం ఓటు చేశారని స్వతంత్రపార్టీ తెలుపుతోంది.

పి. ఎస్. పి కి చెందిన 17 మందిలో హాజరైన 12 మంది తీర్మానానికి ఓటుచేశారని శ్రీ సురేంద్ర ద్వివేది తెలిపారు.

పట్టభద్రులకు "టీలర్‌షిప్‌లు"

రాజ్యసభలో మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, నవంబరు 18

ఇండియన్ గ్యాస్‌ను ఎంపికి చేసేందుకు ఆయిల్ సుచిల్లరగా అమ్మడానికి సంబంధించి డీలర్ షిప్‌లు యివ్వబడ్డాయి. నిరుద్యోగులైన పట్టభద్రులకు ప్రత్యేకంగా ఇంజనీరింగ్ పట్టభద్రులకు ప్రాధాన్యత యివ్వవలసిందిగా ఇండియన్ ఆయిల్‌కార్పొరేషన్‌కు ప్రభుత్వం సలహాయిచ్చింది.

ఈ విషయాన్ని శ్రీ సిద్ధ అంతయ్యకు పెట్రోలియం రసాయనాల స్టేట్ మంత్రి శ్రీ డి. ఆర్. దాదన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

పట్టభద్రులకు ఎన్నిక చేయడంలో తక్కువ ఆదాయంగల నిరుద్యోగులైన యువ పట్టభద్రులకు ప్రాధాన్యత ఇస్తారు.

చంద్రకక్ష్యలో అపోలో ప్రవేశం

హోస్టన్, నవంబరు 17

అపోలో-12 నేడు విజయవంతంగా చంద్రకక్ష్యలో ప్రవేశపెట్టబడింది.

అపోలో 12 ప్రధానయింజను అయిన సర్వీస్ ప్రొపల్షన్ సిస్టమ్ జవిత్రంగా అమర్చిన సమయంలో పనిచేసిందని వ్యోమగాములు హోస్టన్ కేంద్రానికి తెలిపారు. వ్యోమనౌకను కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు ఈ యింజనును అరు నిమిషాలపాటు పేల్చారు.

కక్ష్యలోకి ప్రవేశించగానే వ్యోమగాములు రంగురంగుల పెరిసిస్ చిత్రాలను భూమిపైకి ప్రసారం చేశారు.

బుధవారం ఉదయం తండ్రుపై దిగబోయేముందు వ్యోమగాములు జరపవలసిన అత్యంత క్లిష్టమైన ప్రయోగం చంద్రకక్ష్యలో ప్రవేశించడమే.

భారతీయ కాలమాన ప్రకారం నేటి ఉదయం 8.17 గంటలకు అపోలో 12 ను చంద్రకక్ష్యలో ప్రవేశపెట్టారెట్ ప్రేల్చబడింది.

రేపు ఉదయం చంద్రునిపై వాడు దిగవలసిన ప్రదేశాన్ని గురించిందూ.

భూకక్ష్యలో వున్నప్పుడు రాత్రిసమయంలో కూడా అకాశాన్ని యిరువైపులా నేనుఎన్నడూ చూడలేదని కాన్‌రాడ్ తెలిపారు.

చంద్రోపరితలంపై గల బిలాలు, గడ్డలుగా వున్న ఎత్తైనవి, మైదానాల దృశ్యాలను వారు 30 నిమిషాలపాటు భూమిపైకి ప్రసారం చేశారు.

బుధవారం ఉదయం 9.48 గంటలకు వారు కమాండ్ నౌక నుండి చంద్ర శకటాన్ని వేరుచేస్తారు.

2½ గంటలపాటు వారు అతిక్లిష్టమైన విన్యాసాలు జరిపి ముందుగా నిర్దేశించిన ప్రదేశంలో దిగుతారు.

లోగడ అమెరికా ప్రయోగించిన సర్వేయర్ నౌక 182.88 మీటర్ల వెడల్పుగల బిలంలో దిగింది. దానికి అతిసమీపంలో వీరుదిగవలసి వుంది.

చంద్రునికి కక్ష్యలో తిరుగుతూ అపోలో 18 నిమిషాలపాటు కనిపించలేదు. తరువాత అది కనిపించింది. అప్పుడు అది ఒక ప్రదక్షిణ చేసిందని అమెరికాలో హోస్టన్ కేంద్రం స్పష్టపరచుకుంది.

చంద్రోపరితలంపై ప్రయోగాలు

పౌర నుండంలోనుండి వచ్చే దూళివల్ల భూమి వాతావరణం కలుషితం కాకుండా నివారింపబడుతుందా?

చంద్రుడు శీతలంగా వున్నాడా? శీతమాదిరిగా వున్న చిన్న ఉల్కగుహలూ? లేక భూమి మాదిరిగా లోపల ద్రవరూపంలోనూ పైన దృఢరూపంలో వుందా? చంద్రుని లోపలి పొరలు కంపనాలు పుట్టుకొస్తాయా? చంద్రపదార్థం రసాయనికపర్యవేక్షణకు వల్ల కొన్నిసారి వాతావరణం ఏమైనా ఏర్పడుతుందా?

ఈ రహస్యాలన్నింటికి రేపు చంద్రోపరితలంపైగల కక్ష్యల నడుమలో జరిపే ప్రయోగాలు సమాధానం చెబుతాయి

గత జూలైనెలలో అపోలో 11 వ్యోమగాములు చేసిన రెండు ప్రయోగాలకన్నా యిప్పుడు అపోలో-12 వ్యోమగాములుచేసే ప్రయోగాలు చాలా ఎవరంగా వుంటాయి

చంద్రోపరితలంపై వీరు అయిదు గంటలపాటు ఎరికలను వుంచుతారు. వీరికి అందుబాటులోనున్నవారక యంత్రం ద్వారా విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది. ఇటువంటి విద్యుచ్ఛక్తి యంత్రం అంతరిక్ష నౌకలో కొనిపోవడం యిదే ప్రథమం.

చంద్రునిపై అమర్చబడే "అల్‌సెప్" అనే పేరుతో పిలవబడే ఈ ఎరికల సమూహం భూమిపైకి పంపిన ఒక సంవత్సరం వరకు సమాచారాన్ని పంపుతుంది

ఈ అయిదు ఎరికలకు కేంద్రంగా సెంట్రల్ స్టేషన్ వుంటుంది. దీనితో ఈ అయిదు ఎరికలను రిబ్బన్లరంటి తీగలతో కలుపుతారు.

ఈ అయిదింటిలో సెస్మోమీటరు ఒకటి. ఇది అపోలో-11లో తీసుకపోయినదానిమాదిరిగానేవుంటుంది ఇది చంద్రకంపనాలనుపట్టి పరిశీలించేందుకు ఉల్కలు ఢీకొనటంవల్ల ఎర్పడే కంపనాలు చంద్ర బిలాల అంచు నుండి లోపలికి జారినదే కొలత ధ్వనులను రికార్డు చేస్తుంది. ఈ యంత్రం ద్వారా చంద్రగర్భ నిర్మాణం గురించి శాస్త్రజ్ఞులకు సమాచారంలభిస్తుంది.

చంద్రుని అయస్కాంత క్షేత్రాన్ని పరిశీలించేందుకు మాగ్నెటోమీటరు ఒకటివుంటుంది.

1985 నాటికి చంద్ర లోకానికి వినోదయాత్ర

1985 నాటికి సెలవు దినాలు గడిపేందుకు ప్రజలు చంద్రలోకానికి వెళ్ళగలుగుతారు.

ఇందుకు సంబంధించిన వివిధ రకాల వ్యోమనౌకలు, కక్ష్యలో తిరిగే వేదికలను ఉత్తర అమెరికాలో నార్త్ అమెరికన్ కార్పొరేషన్ తయారు చేస్తున్నదని వారిని 1980 లో ప్రయోగించవలసి వస్తుందని ఆ సంస్థకు చెందిన డాక్టరు క్రాస్ అన్నారు.

భూమినుండి చంద్రుని చేరుకునేందుకు ఒక వారం రోజులు పడుతుందనీ, దారిలో ఎమర్జెన్సీలు చాలాసార్లు ఒక నౌక నుండి మరో నౌకలోకి మారవలసి వుంటుందని అదే సంస్థకు చెందిన డాక్టరు హెరికె ఒక ప్రకటనలో పేర్కొన్నారు

ఒక షటల్ నౌకలో యాత్రికులు భూకక్ష్యలోని అంతరిక్ష వేదికను చేరుకుంటారు అక్కడివారు అంతరిక్షంలో తిరుగుతారని, తరువాత మరోనౌకలో 100 గంటల సేపు ఎమర్జెన్సీ గావించి చంద్ర కక్ష్యలో తిరిగే స్టేషన్‌కు చేరుకుంటారనీ అక్కడి నుండి చంద్రునిపైకి ఒక షటల్ నౌకలో వెళ్ళుతారని అయన అన్నారు.

ప్రధానికి మహారాష్ట్ర కాంగ్రెస్ తోడ్పాటు

శాసనసభాపార్టీ ఏకగ్రీవ తీర్మానం

నాగపూర్, నవంబరు 18

ప్రస్తుత వివాదంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని బలపరచాలని మహారాష్ట్ర కాంగ్రెసు శాసనసభా పార్టీ నిన్న ఏకగ్రీవంగా నిశ్చయించింది.

ప్రధానమంత్రిని బలపరుస్తూ మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, హోంమంత్రి శ్రీ చవాన్ తీసుకున్న వైఖరిని ఆమోదిస్తూ నిన్న ఇక్కడ శాసనసభాపార్టీ ఆమోదించింది.

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్ అధ్యక్షత వహించారు.

నవంబర్ 22, 23 తేదీలలో ప్రధాని అనుయాయులు ఢిల్లీలో ఏర్పాటుచేసిన ఎ. ఐ. సి. సి. రిక్విజిషన్ సమావేశాన్ని కూడా సభ్యులు బలపరచారని శ్రీ నాయక్ చెప్పారు.

లఘు పరిశ్రమలకు ప్రభుత్వ ప్రోత్సాహం

శ్రీ కె. జయభాస్కరరెడ్డి ఉద్ఘాటన

హైదరాబాద్, నవంబరు 18

రాష్ట్రంలో లఘుపరిశ్రమలకు సాధ్యమైనన్ని ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం యిస్తుందని, తద్వారా రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల పారిశ్రామికీకరణ దశను త్వరితం చేయడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి నేడిక్కడ అన్నారు.

హైదరాబాదులో లఘుపరిశ్రమల సంస్థలో మూడు రోజులపాటు ప్లాస్టిక్ పరిశ్రమలపై జరుగనున్న సెమినార్‌కు అయన ప్రారంభోత్సవం చేస్తూ పై విధంగా అన్నారు

సాంకేతిక విజ్ఞానాన్ని సాధ్యమైనంత ఎక్కువగా వినియోగించుకోవడం ద్వారా ఉత్పత్తి వ్యయంలో తగ్గుదల, నాణ్యత పెరుగుదలకు, ఉత్పత్తులను ప్రత్యామ్నాయ వినియోగాలకు మళ్ళించే అవకాశాన్ని పెంచే లక్ష్యంతో దేశవ్యాపితంగా నున్న ముడిసరుకులు, తయారీదార్లను, యంత్రాల సరఫరాదార్లను, రాష్ట్రంలోని ప్లాస్టిక్ తయారీదారులు ఒకటొకటి కలిసికుంటేచేసే ఉద్దేశంతో ఈ సెమినార్‌ను ఏర్పాటు చేశారు.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ అబిద్ హుస్సేన్ అధ్యక్షత వహించారు.

తెలంగాణా ప్రాంతంలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సాహం యివ్వడానికి చౌకగా భూమి, చౌకగా విద్యుత్ సరఫరా తదితరమైన లాంటి సౌకర్యాలను ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని శ్రీ విజయభాస్కరరెడ్డి తెలిపారు.

కేరళనుండి 15 మంది హాజరు

కేరళలోని 25 మంది ఎ. ఐ. సి. సి సభ్యులలో 15 మంది ఢిల్లీ ఎ. ఐ. సి సికి "తప్పక" హాజరౌతారని తిరువనంతపురం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ విక్కంబి పురుషోత్తమన్ నిన్న తిరువనంతపురంలో చెప్పారు.

అల్వేలో కె. పి. సి సి సర్వసభ్య సమావేశం గందరగోళంలో ముగియడాన్ని గురించి విలేకరులడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ పి. సి. సి అధ్యక్షులు శ్రీ టి. ఓ. దాసా అందుబాటులోలేక బాధ్యులని చెప్పారు.

ఢిల్లీ ఎ. ఐ. సి. సి. కి హాజరయ్యే 15 మందిలో కాంగ్రెసు శాసనసభా పార్టీ నాయకుడు శ్రీ కె. కరుణాకరన్, మాజీ ముఖ్యమంత్రి శ్రీ శంకర్, కె.పి.సి.సి. కోశాధికారి శ్రీ సి. ఎం. స్టీఫెన్, కె. ఎ. దామోదర మేనన్, తాను వున్నారని శ్రీ పురుషోత్తమన్ తెలిపారు.

కాశ్మీర్ ముఖ్యమంత్రి

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని, ఆమె విధానాలను రాష్ట్రకాంగ్రెసులోని పోరాటం, అయిన సహచరులు బలపరచడాన్ని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ హర్షించారు.

వి. బి. రాజు విజ్ఞప్తి

బళ్ళారిలో విలేకరి శ్రీమతి ఇందిరాగాంధీని బలపరచవలసిందిగా ఆంధ్రప్రదేశ్ మాజీ రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు.

నిర్దిష్ట లక్ష్యంగలపార్టీలో మాట్లాడుతూ శ్రీ రాజు ఈ విషయం చెప్పారు.

రిక్విజిషనిస్టుల ఎ. ఐ. సి. సి. పెండాల్

న్యూఢిల్లీ, నవంబరు 17

నవంబరు 22, 23 తేదీలలో ఢిల్లీలో జరిగే ఎ ఐ. సి. సి. సమావేశం విముఖం వల్లకాయ్‌పేర్‌హౌస్ లాన్స్‌లో 5 వేల మందికి సరిపోయే పెండాల్ నిర్మిస్తామని రిక్విజిషనిస్టుల ప్రతినిధి ఒకరు చెప్పారు.

పెండాల్ నమీపంలోని హౌంగార్డ్ ఆడిటోరియం, ఉపసంఘ సమావేశాలకూ, సాంస్కృతిక ఉత్సవాలకు ఉపయోగించబడుతుందని తెలిపారు.

నవంబరు 19 శ్రీమతి ఇందిరాగాంధి పుట్టిన రోజును "యువశక్తి దినోత్సవ"గా జరుపుకోవాలని యువజన, విద్యార్థి ఉపసంఘాలు నిర్ణయించాయి. ఈ సందర్భంగా ప్రదర్శన, అనంతరం తీన్‌మూర్తి భవన్ (నెహ్రూ నివాస గృహం)లో సమావేశం జరుగుతాయి.

మైసూర్ కాంగ్రెస్‌లో గండి?

బెంగుళూరు, నవంబరు 18

ఎ ఐ సి. సి సభ్యుడుగావున్న మైసూర్ మంత్రి ఎవరూ నవంబరు 22, 23 తేదీలలో ఢిల్లీలో జరిగే ఎ. ఐ సి. సి. కి వెళ్ళరని ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నిన్న ఇక్కడ చెప్పారు.

మైసూర్ రాష్ట్రంలోని 34 మంది ఎ. ఐ. సి. సి. సభ్యులలో ముఖ్యమంత్రి, ఏడుగురు కాబినెట్ మంత్రులు, ఒక డిప్యూటీ మంత్రి ఏ. ఐ. సి. సి. సభ్యులు.

ఈ 34 మందిలో కనీసం 17 మంది ఢిల్లీ ఎ. ఐ. సి. సి. కి వెళ్ళరాని రిక్విజిషనిస్టుల ప్రతినిధి ఒకరు చెప్పారు.

శ్రీ పాటిల్ నిన్న ఢిల్లీవెళ్ళి ముందుగా మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటుచేసి కాంగ్రెసు ముఖ్యమంత్రుల బహుళత్వ ప్రయత్నాలలో తాను తీసుకున్న వైఖరిని వివరించారు.

ఆదాయవ్యత్యాసాలు తగ్గింపుకు చర్యల

చిత్రసీమలో

'ప్యార్ హి ప్యార్' చిత్రంలో న్యూ సన్నివేశంలో వైజయంతిమాల

చిత్రసమీక్ష

ప్యార్ హి ప్యార్

(రాస్ట్ మన్ కలర్)

ఆవకాశముస్తే పశువుఅస్తి కాదేమో, అందరు పెళ్ళాలనుకొని, అందులు ఎన్ని అపాయిత్యాలకైనా సిద్ధపడేరమ పేదుఱన్న యీసమాజంలో ఆలాంటిదస్తి తనది కాని తానున్నది పరుల స్థానం నని తెలిసి ఆ అస్తిని త్యజించడంలోపాటు, అప్పటివరకూ పెంచుకున్న ప్రేమను, ఆర్మీయతను విస్మరించి స్వార్థపరులు లేకపోలేదు.

ఈ రెండు విభిన్న మనస్తత్వాల చిత్రీకరణే ఆర్. ఎస్. ప్రొడక్షన్స్ వారి (రాస్ట్ మన్ కలర్) చిత్రం 'ప్యార్ హి ప్యార్.'

చిత్ర కథ వెనుక వున్న విషాదాన్ని మరుగుపరుస్తూ చిత్రం అంతా నవ్వులు కురిపిస్తూ సంఘటనలు తీర్చిదిద్దడం ఈచిత్రంలో ప్రత్యేకత.

కైలాస్‌నాథ్‌గుప్తా తనకోర్కెమేరకు యశోధరా దేవిని గర్భవతి కాగానే స్వీకరించేందుకు తన అంతస్తు అడ్డొచ్చి వదిలేస్తాడు.

తర్వాత పల్చొత్తావిడి వెళ్ళి, భార్య కవ్వించకపోగా ఆశ్రమంమేనేజర్ నాస్తికపాలుబడ్డవల్ల లక్ష్మీదాసు అనేనిపేర పింతుపు కొడుకును తన కొడుకుగా తీసుకువెళ్తాడు.

గత్యంతరంలేక యశోధరాదేవి కొడుకును లక్ష్మీదాసు తీసుకొనివెళ్ళి పెంచుకుంటుంది.

కైలాసనాథ్‌గుప్తా కొడుకుగా విజయ్ (దర్మేంద్ర), లక్ష్మీదాసు కొడుకుగా గో.గో (మెహమూద్) ఒకే స్థానంలో మరొకరు పెరిగి పెద్దవారై అత్యంత స్నేహపాత్రులౌతారు. విజయ్ ఇంజనీరు గో. గో కారు డ్రైవర్‌గా వుంటాడు. సి. ఐ. డి. ఆఫీసర్‌గా విజయ్ పనిచేస్తుంటాడు.

తర్వాత తిరస్కరింపబడి, కొడుకును ఆశ్రమంలోనే వదిలివెళ్ళిన యశోధరాదేవి పెంపకంలో పెరిగిన కవిత (వైజయంతిమాల) విజయ్‌మీద ప్రారంభమైన ద్వేషం ప్రణయంగా మారుతుంది.

పరేష్ (ప్రాణ్) అనే రౌడీ దుకాణాలు కబళించి కవిత తండ్రిని హత్య చేయించిన ఆమె పినతండ్రి కవిత, విజయ్ ప్రేమాయణాన్ని తెలివిగా ఉపయోగించుకోజూస్తాడు.

తరువనితలంపుగా తన ధర్మపుకోర్కె తాదే విని చూచిన కైలాసనాథ్‌గుప్తా అనందోత్సాహంతో యింటికి తీసుకొస్తాడు. ఇంతలో సావిత్రి వన్నన దుష్టపరివారం పరిత్యాగం నతీష్ విజయ్‌స్థానంలో రావడం, తాను నున్నది పరాయిస్థానంలోనని తెలిసిన విజయ్ పెళ్ళాడడానికి సిద్ధపడడం అప్పటి దురాశ తండ్రి, కొడుకులుగా మనలిన కైలాస్‌నాథ్‌గుప్తా, విజయ్‌లను గుండె కోత పెట్టుంది. నతీషే తన నిజమైన కొడుకని భ్రమిస్తున్న యశోధరాదేవికిమాత్రం సంతోషంగానే వుంటుంది.

చివరకు విజయ్ తన తల్లిని, కైలాస్‌నాథ్‌గుప్తా, యశోధరాదేవిని నిజమైన కొడుకును తెలుసుకొని, నతీష్, సావిత్రుల కుట్రను భగ్నం చేయడంతో కథ సుఖాంతమౌతుంది.

నాయికా, నాయకులుగా వైజయంతిమాల, ధర్మేంద్ర నటించడం యిదే ప్రథమమైనా నటనలో ఒకరుగు ముందుకే వేశారని చెప్పాలి.

మెహమూద్, హెలెన్, (జూ) మెహమూద్ లందించిన హాస్యం, వైజయంతిమాల, హెలెన్‌ల విన్నరహిత నృత్యాలు ప్రేక్షకుల్ని ఆనందపరవశుల్ని చేస్తాయి.

శంకర్ జైకిషన్ సంగీత దర్శకులు. 'దేఖ్ హైతెరా, అంఖోంమే', 'తుమెరా, మైతెరా దునియా ఖ్రేల్' అన్న పాటలు ప్రచారణ పొందగలవు.

ఇంకాతా చిత్రంలో మదన్‌పూరి, ఫుమార్ సన్నివేశాలు నటించారు.

బిస్వోసోని దర్శకత్వంలో రాకారామ్, నరేన్‌వాగై నిర్మించిన ఈ చిత్రాన్ని వెరైటీ పిక్చర్సువారు విడుదల ఆంధ్రలో చేస్తారు.

— వీరా

శ్రీ సరస్వతి చిత్ర 'యదా నాయకురాలు'

దర్శక, నిర్మాత శ్రీ గిడుతూరి సూర్యం శ్రీ సరస్వతి చిత్ర ప్రొడక్షన్ క్రింద ద్వితీయ చిత్రంగా 'యదా నాయకురాలు' అనే పేరుతో ఒక సరికొత్త సాంఘిక చిత్ర నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. స్క్రిప్టు పనుల్లో పాగు నున్నది.

ఈ చిత్రానికి రెంటాల గోపాలకృష్ణ సంభాషణలు సమకూర్చుతున్నారు.

పూర్ణ అవినేత శ్రీ డి. కామరాజు ఈ చిత్రనిర్మాణానికి అవసరమగు సంపాదనను యిస్తూ ప్రోత్సహిస్తున్నాడు. త్వరలోనే నటీనటులను నిర్ణయిస్తారు.

కథ, స్క్రీన్ ప్లే దర్శకత్వం: శ్రీ గిడుతూరి సూర్యం. నిర్మాతలు: గిడుతూరి సూర్యం, నల్ల వెంకట్రావు

'యమలోకపు గూఢచారి' చిత్రంలో కృష్ణకుమారి

'నిరుపమహృదయాలు' చిత్ర శతదినోత్సవం

యస్.వి.యస్ ఫిలింస్‌వారి "నిరుపమ హృదయాలు" చిత్ర శతదినోత్సవం నవంబరు 21 వ తేదీ ఆదివారం ఉదయం విజయవాడ బైపాస్ టాకీస్‌లో జరుపుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ శతదినోత్సవం నకీరటులు, సాంకేతిక నిపుణులు పాల్గొంటారు

* మహా విస్టా పిక్చర్సు "శ్రీదేవి" 8 రీళ్లు పూర్తయింది. హరనాథ్, కె. ఆర్. విజయ. రాజబాబు. అల్లు రామలింగయ్య సాక్షి రంగారావు ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు. ఈ చిత్ర దర్శకుడు బి. ఎస్ నారాయణ, నిర్మాత నారాయణ

కొంప లంటుకుంటున్న కులాచారం

ఆంధ్రావూరి యువరాజు మనోహర్, తన దేశంలో జరుగుతున్న వసంతోత్సవాలలో పాల్గొన్న అయిదుగురు రాచకన్యలను మాడుమనమంటూ, వారిని వెక్కుక్కుంటూ బయలుదేరాడు. అతన్ని వెక్కుక్కుంటూ మనోహర్ మిత్రుడు వైకుంఠం ప్రయాణం కట్టాడు. ఎంతో పీడతో ముందుకు పోవాలనుకున్న వైకుంఠం, ఎంత ప్రయత్నించినా గట్టు అందని గోతిలో పడిపోయాడు. అయితే తానుగా పడలేదు. అంతకుముందే అందులో పడి సహాయంకొరకు కేకలేస్తున్న కోయ నాయకుడు సింగన్న కూతురు వసంతను రక్షించబోయి పడిపోయాడు. వర్షవాడు పూడుకున్నాడా? గట్టు అందుకోనేందుకు ఏకరకాలుగా ప్రయత్నించాడు. ఎంతకూ అందదే. విసుగుచెయ్యారు.

అతనికు "నీ పేరు?" అన్నారు.

"వంశి" అంది వయ్యారంగా.

"నా పేరు వైకుంఠం. ఇంద వంశి తిను," అనిపోయిన వైకుంఠం, మూట విప్పి వంశి అందించాడు.

"ఒద్దులే... ఒక్కడే వుంది. నువ్వు తిను."

"నీకు సగం... నాకు సగం... ఇది తింటూ ఈ రాత్రి యీ గోతిలోనే గడుపుదాం..." సగం అందించాడు.

వంశిని ఎవో ఠ్ఠాకం వచ్చింది. అత్యంతగా వైకుంఠాన్ని ఎగాదిగా చూసింది. "ఒక రాత్రి ఇక్కడే వుంటే, మా కులాచారం ప్రకారం మనిద్దరికీ పెళ్ళి జరుగుతుంది" అంది.

నోట్లో పెట్టుకున్న వంశి అదుపాంతం క్రిందకు జారింది వైకుంఠానికి... 'వద్దాం' అంటూ అరిచాడు.

అంతలో ఏనుగుల సీంబారం వికృతంగా వినిపించింది. "అయ్యబాబోయ్. వద్దాం" అంటూ భయంతో వైకుంఠానికి అతుక్కుపోయింది.

"ఏమిటది?" అడెన్నర్సును యిద్దరూ అడిగారు.

"ఏనుగులు...అది మనపైన పడితే మనమ గోవిందా...గోవిందా" అంది.

వైకుంఠానికి ఒక్కసారి వైకుంఠం కనపించకపోయింది. ఇటు తేరా ఇక్కడేవుందీ తెల్లవారితే ఒకరితో పెళ్ళి ఏనుగులు పైనపడితే ఒకేసారి గోవిందా!

వక్కని హాస్యంతో నిర్మిస్తున్న రాజసమేశం సంతోషిని ఫిలిం వారి "గండర గండడు" చిత్రంలోనిది. వైకుంఠం మోహనరావు సత్యం, వంశిగా సురేఖ నటిస్తున్నారు.

దర్శకత్వం - కె. యస్. ఆర్. దాసి నిర్మాతలు - జి. రాజం, పి. వంశీధరావు ఆంధ్రలో ఆనందాత్మ ఫిలిం, సీతారామ ఫిల్మ్స్, నైజాంలో శ్రీ సరస్వతి పిక్చర్స్, మైసూర్‌లో దినాయక్ ఫిలిం ద్వారా డిసెంబరులో ఈ చిత్రం విడుదలకానున్నది.

రాజు - రాణి గా చలం, శారదలు

రాజు - పూలోకంలో ... హాస్య చిత్రం ఇదివరకే. యమలోకానికి వెళ్ళి తన తుంటరి చేష్టలతో తిరుగుతూ యమలోకపు పూలతోటలో పాడుతూ ఉన్నాడు.

అప్పుడు అందాల తరుణి యమలోకపు పూలతోటలో పాడుతూ ఉన్నాడు.

వాడి యమలోకానికి రాజును సహోదరుడు. సహోదరుడు యిచ్చిన గడువు పూర్తయ్యేలోగా రాజును తిరిగి యమలోకానికి తీసుకు రావడం అదే విధి:

అయితే అంతా అడుమాలైంది. రాజును ప్రేమించింది రాణి. రాజు మరోకరాణి శారదను ప్రేమించాడు. ఆ విషయం తెలిసి కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్నది రాణి.

"అరె... లోకంలో మగవాళ్ళేంటి? ఇంకా నిద్ర పోలేదా?" గదిలోకి వస్తూనే అడిగాడు రాజు రైటు వెలిగిస్తూ...

రాణి సద్దుకు కూర్చుంది. "నిద్ర దాకడవైంది రాజు ... అది అందరికీ అందుబాటులో వుండదు." వ్యంగ్య ధోరణిలో అంది రాణి.

రాజు అర్థం చేసుకోలేకపోయాడు. అది నిజ

"తారాశశాంకం" చిత్రంలో తార పాత్రధారి దేవిక

రాణి... ఇంకెంతలే త్వరలో హంతకుణ్ణి పట్టేస్తాం."

"దానికో సమాధానమని పూర్తిపుకుంది" ఖచ్చితంగా అంది ఆమె స్వరంలో ద్వంద్వార్థం ప్రతిధ్వనించడం గ్రహించాడు రాజు.

"అదేంటి అలా పడదేని మాట్లాడుతున్నావ్? నామీకుయం నీకేవాదా? అసూయగా చూచాడు రాజు.

"అవును. నిన్నటివరకు ఆ ఆశతోనే వున్నాను."

"ఇప్పుడు మాత్రం ఏమైందనీ?"

"నిన్నటికీ రేపటికీ ఎంతోతేడా వుంటుంది రాజు." అమె నయనాలనుంచి కన్నీళ్ళు జలజల రాలాయి.

"అలేదానికే ... వింతగా మాట్లాడుతున్నావ్ ... ఎందుకాకన్నీళ్ళు . . ఇప్పుడే పైందని . . నేనేమన్నానని?"

నువ్వేమన్నాచిదనవ్వుతో సహకరిస్తాను, సహిస్తాను. కాని ..." అంటూ ఆగి



'ధర్మదాత చిత్రంలో' నాగేశ్వరరావు, రాజబాబు, జగ్గారావు

ఉంది.

"ఆ...కాని...అర్థంకాలేదు రాజుగారు.

"ఇప్పటి నువ్వు దాచుకుంటావు రాజు ... నేను రగింపలేదు..." తలదించుకుంది.

"చెప్పవోయ్...ప్లీజ్..." చేతుల పట్టుకు కూర్చుకున్నాడు రాజు.

ఆమెలో కోపం కట్టి తెలుపుకుంది. పేరంలో.

"రాణి అనే వ్యక్తి యిక్కడుందని నీకు తెలియా వుందా? నువ్వు నలుగు యిలా కొచ్చింది అసూయ విరోధసహనమా? లేక శారద ప్రేమ కోసమా?" నిలదీసి అడిగింది.

యమలోకపు ప్రస్తుతం యమలోక అధికారి వున్న రాజు భక్త యమలోకపు రాణి లోకం చూసి అలాగే నిశ్చేష్టుడై నిలుచున్నాడు.

వక్కని హాస్యంతో ధారాళ యమలోకం అనుకరించేస్తున్న రాజుగారవలం, రాణిగారవద నడిస్తున్న యీ సన్నివేశం ఉదయశంకర్ పిక్చర్స్ వారి "యమలోకపు గూఢచారి" చిత్రంలోనిది.

స్క్రీన్ ప్లే. దర్శకత్వం. పి. శ్రీనివాస్; సమర్పణ - జి. వెంకటరెడ్డి; నిర్మాతలు పి. నారాయణరెడ్డి; ఎస్. వెంకటసుబ్బారెడ్డి. డి. నాగమల్లారెడ్డి.

డి. యల్. నారాయణ నిర్మిస్తున్న "ఎకరా" నిర్మాణం పూర్తి కావచ్చింది. ఈ చిత్రాన్ని ఆంధ్రలో తోట పిక్చర్స్‌వారు విడుదల చేస్తారు.

పద్మావతి ఫిలింస్ సైంటిఫిక్ స్పై చిత్రం

శ్రీ యం. పల్లిదాస్వరరావు 'శ్రీ పద్మావతి ఫిలింస్' ద్వారా తొలిరో సైంటిఫిక్ స్పై చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఇందులో కృష్ణ, రాజబాబు, నెల్లూరు కాంతారావు, విజయనిర్మల, త్యోతిలక్ష్మి, విజయలలిత మొదలైనవారు నటిస్తున్నారు.

రచన శ్రీ ఆత్రేయ, సంగీతం శ్రీ మహాదేవన్.

ఈ చిత్రానికి నిర్మాత, దర్శకుడు శ్రీ యం. పల్లిదాస్వరరావు.

'బందిపోటు ఫీమన్న'

ఎం. పల్లిదాస్వరరావు దర్శకత్వంలో దాస్కర్ పిక్చర్స్ వారు నిర్మిస్తున్న 'బందిపోటు ఫీమన్న' చిత్రానికి షూటింగ్ కార్యక్రమాలన్నీ పూర్తయ్యాయి. బందిపోటు ఫీమన్న పాత్రధారి ఎస్. వి. రంగారావు

ఇంకా కృష్ణ, విజయనిర్మల, అంజలి నాగయ్య, రాజబాబు, రమాప్రభ, జగ్గారావు, చంద్రమోహన్ కె. వి. బలం తదితరులున్న ఈ చిత్రాన్ని లత మెలోడీ మువీస్ యస్ నారాయణ సోనేపూడి ప్రస్తుతాయి సన్నాహాలు జరుగుతున్నవి.

అపారంగా పశునష్టం; సహాయానికై కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గం విజ్ఞప్తి

(4 వ పేజీ తరువాయి)

కివిడీ, సాందాలు, కృష్ణకాటుకలు మొదలైన పండ్లదాలు మరీ దెబ్బతింటాయి. పంట చేతికి వచ్చినపుడు పేద రైతులు వెంటనే తక్కువ ధరకు అమ్ముకుంటారు. ఎక్కువ పూలు కలిగిన భూస్వాములుమరీ అలవ్యంగా ఎక్కువ ధరకు అమ్ముకుంటారు. అందుచే సగటున బస్తా 1 కి 45 రూపాయల చొప్పున 70 లక్షల బస్తాలకు రు. 31,50,00 000 నష్టం వస్తుంది.

ఇంతే గాకుండా తడిచేల్లో పండను కోతకోయుట మొదలగు పనులకు రైతులకు అధికధరలు కాగలవు. యీ విధంగా అన్న దాతలయిన రైతు అష్టకష్టాలు పడవలసిన దుస్థితి ఏర్పడింది.

కొబ్బరితోటలకు నష్టం

పశ్చిమగోదావరిజిల్లాలోయిల్యంగా నరసాపురం, తణుకు, పిడుపురం ప్రాంతాలలో కొబ్బరితోటలు విస్తారంగా వున్నవి. మెట్ట ప్రాంతాలలోనూ ఇటీవల ఏలూరు తాలూకా విజయరాయి మొదలైన గ్రామాలలో కొబ్బరితోటల సేరారు. యిటీవల రెట్టా పిరిమా అంటూ కాలువగట్లమీద గ్రామాలలో రెండువుగట్లమీద పొలాలగట్లమీదకొబ్బరితోటలు పెంచుకున్నారు యివి అన్నీ మొత్తంగా చూస్తే జిల్లాలో 25వేల ఎకరాలలో కొబ్బరిచెట్లు ఉన్నాయి. ఒక ఎకరానికి సగటున 70 కొబ్బరి చెట్లు వేస్తారు. కొబ్బరి చెట్లు సాలుకు 50 రూపాయల నుండి 100 రూపాయలవరకు ఆదాయం ఇస్తుంది. అందుచే సగటున రసీదు చెట్టు 1 కి 60 రూపాయల కొబ్బరి కొబ్బరిపిలా ఎకరానికి 70 చెట్లు కొబ్బరి 17 లక్షల 50 వేల చెట్లు సాలుకు 10 కోట్ల 50 లక్షల రూపాయల నష్టం ఉంటుంది. యీ తుఫాను మూలంగా కొబ్బరిచెట్లు సుమారు పదవత్సరాలలో కాయవు. అందుచే యీ నష్టాన్ని మూడు సంవత్సరాలకు వేయవలసి వస్తే రు. 31,50,00,000 లు అవుతుంది.

ఇంతేగాకుండా పశువులు ఎకరానికి 15 చెట్లు పూర్తిగా వేళ్ళతో దూరి పడడంగాని, మధ్యను విరిగిపోవడంగాని జరిగింది. అందుచే యీనష్టాన్ని అందుకోవలేటు పైగాయా పాడై పోయినవారు అయినవారు ఎకరానికి రు. 200 లు చొప్పున యీ మూడు సంవత్సరాలు రైతు పెట్టుబడి పెట్టారు. ఇదేకాకుండా రైతుమీద పెట్టి భారమేగాక పశువులకు లేదు ఈ అలాగు రెండు నష్టాలు పడవలసిన కొబ్బరితోటల మూలంగా రైతులకు రు. 31,50,00,000 లు ఏకరా నష్టంగా ఇందులో ఎనుము, విత్తులోటులు ఎకరానికి చెవ్వవచ్చు.

చెరకు రైతులకు నష్టం

ఈ జిల్లాలో యిటీవలి కాలంలో రైతులు విస్తారంగా చెరకు వ్యవసాయం చేయుచున్నారు. తణుకులో రెండు పంచదార ఫ్యాక్టరీలు పాడుకొల్లులో ఒకటి, బాగల్లులో ఒకటి మొత్తం 4 ఫ్యాక్టరీలు ఉన్నవి. ఇంతేగాక జిల్లాలో అనేక బెల్లపారి ఫ్యాక్టరీలు ఉన్నవి. పంచదార తయారు చేయడమేగాకుండా జిల్లాలో పెద్ద ఎత్తున బెల్లం కూడా ఉత్పత్తి చేస్తారు. అందుచే జిల్లాలో సుమారు 80 వేల ఎకరాలలో చెరకు వండిస్తున్నారు. జిల్లా కలెక్టరుగారి అంచనా ప్రకారమే ఎకరానికి సగంపంట నష్టం అవుతుంది. అంటే ఎకరానికి సగం అనుకుంటే ఎకరానికి రు. 3000 లు అనుకుంటే ఎకరానికి రు. 1500 లు నికరనష్టం యీ రకంగా 80 వేలఎకరాల చెరకు రు. 12 కోట్లు నష్టం.

ఈ జిల్లాలో 50 వేల ఎకరాలలో మిర్చి ఉత్పత్తి చేస్తున్నారు. మిర్చి రోటలకు ఎకరానికి రెండువేల రూపాయలచొప్పున 10 కోట్ల రూపాయలు నష్టం వుంటుంది 20 వేల ఎకరాలలో అరటితోటలు పెంచుకున్నారు. అనేక జిల్లాలకు అరటిపండ్లు, అరటిపూలు, అరటి ఆకులు యిక్కడి నుండి ఎగుమతి చేస్తున్నారు. ఈ అరటితోటలు అన్నీ పూర్తిగా పడిపోయినవి. సగటున ఎకరానికి 3 వేలరూపాయలు నష్టంచూపి అరటితోటల మూలంగా అయితోల్లు నష్టపడుతుంది.

ఈ జిల్లాలో నాయుపొగాకుసాగు చాలా విస్తృతమైనది, చింతలపూడి, పోలవరం, కొమ్మాలు, ఏలూరు, తాడేపల్లిగూడెం తాలూకాలలో రైతులు నాటుపొగాకు పండిస్తారు. నాట్లువేయడానికి పూర్వమే ఎకరానికి రు. 500 లు ఎరువులు బంగారాకు తగలబెడతారు. ఈ పొగాకుమొక్కలు గాలిదాడికి అడుగుమొదట పుచ్చుకుని విరిగిపోయినవి తరిగి అన్ని ఎకరాలలోను పూర్తిగా పోయినట్లయినవి. నాటు కూడా కొరకే అవకాశం లేదు. జిల్లాలో దసరా ఇక ఎకరాలలో పొగాకు వేస్తారు. అందుచేత సగటున ఎకరానికి మిమ్మి రూపాయలు నష్టం లెక్కచేస్తే ఇక ఎకరాలకు 10 కోట్ల రూపాయలు నష్టం అని తేలుతుంది.

పండ్ల తోటలకు నష్టం

ఈ జిల్లాలో 6 వేల ఎకరాల మామిడి తోటలు, 6 వేల ఎకరాలు నిమ్మతోటలు, ఇదేగాక ఎరిపాక బత్తాయి వగైరా కూడా వున్నవి. ఇందులో ఎనుము, విత్తులోటులు ఎకరానికి గొర్రెలు, పెద్దపురవరపన్ను తాలూకా 100 గొర్రెలు దొమ్మ మహాలక్ష్మి తాలూకా 100 జీవాలు, ఎండుల గంగాదేవి తాలూకా 50 జీవాలు, బిట్టపు రామ్మూర్తి తాలూకా 50 జీవాలు చనిపోయినవి.

ఒక్క గ్రామంలోనే వెయ్యి, గొర్రెలు మృతి

ఒక్క సేరిపాలెం గ్రామంలోనే వెయ్యి గొర్రెలు చనిపోయినవి. ఈ విధంగా పశువరంగా వ్రాయుటకు సాధ్యపడనంగాని, సమద్రపుతీరంలో ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, ఉమ్మెన మూలంగా పెద్ద సంఖ్యలో చనిపోయినవి. ఈ నష్టం ఎంతో వేయలకు అంతుచిక్కుటంలేదు

జిల్లాలో తాటాకు ఇండ్లు, పూరిండ్లు అన్నీ నష్టపడ్డాయి. ఎంతో కొంత నష్టపోని ఇల్లు ఒకటీరాదా ఉండదు తాడేపల్లి గూడెంలోపూర్వ పాడ్‌ఫ్యాక్టరీలు రెండు లక్షల రూపాయలు నష్టం వచ్చింది నగిడి లెందపల్లి రెండు, గూడ్లపాలెంవద్ద ఒకటి, లోకిపల్లి వద్ద ఒకటి. లక్ష్మీపురం లాకువద్ద ఒకటి, లాంచీలు మునిగి పోయాయి. గణపవరంలో ఒక్క కోడూరు వెంకటేశ్వరరావు నిల్వలే 80 వేల రూపాయలు ఉంటుంది. భీమవరంలో మామిడి నిల్వలు. తాడేపల్లిగూడెంలో తెలుసు. అయితంపూడి వద్ద ఒకటి ఇంకా పూరింటి పండదారు ఫ్యాక్టరీలు చెప్పతున్నవి. ఈ విధంగా అనేక యిళ్లకు, ఫ్యాక్టరీలకు మొదలైన వాటికి ఎక్కువ నష్టాలు కలిగినవి.

మత్స్య పారిశ్రామికులకు అపార నష్టం

పశ్చిమ గోదావరిజిల్లాలో నరసాపురం, పిడుపురం తాలూకాలలో సముద్రపు తీరాన మత్స్య పారిశ్రామికులు చేలోలేదు వలసిస్తున్నారు. సుమారు 2 గజములు ఎత్తున సముద్రపు నీరు ఉప్పెనగా రావడం వలన (తుఫాను వైపుగా) విపరీతమైన గాలి మూలంగా చేలోలేని మత్స్యపారిశ్రామికులకు పడవలు, వలలు, మొదలైన జీవనాధారాలు కొట్టుకుపోయినవి. ప్రభుత్వం వీరందరికి ఉపశమనాలు, అప్పులూ సమకూర్చి తిరిగి జీవనాధారాలు కల్పించాలి. ఇదేవిధంగా జిల్లాలో చేసే పారిశ్రామికులు చాలా పెద్ద ఎత్తున నష్టపడ్డారు. వీరందరి పూర్తి సమాచారాన్ని ఇవ్వవలసి వుంటుంది.

రాష్ట్రపతి పంజాబ్ పర్యటన

చండీఘర్, నవంబరు 17

గురునానక్ జన్మదిన శతజయంతిలో పాల్గొనేందుకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నవంబరు 23న ఇక్కడికివస్తారు. పంజాబ్‌లో రెండురోజులు పర్యటిస్తారు.

నెం.	ఎకరాలు	పంట వివరం లేక ఇతర నష్టం	నష్టం వివరం కోట్ల రూపాయల్లో
1.	7 లక్షలు	వరి ధాన్యం	రు. $31\frac{1}{2}$ కోట్లు
2.	25 వేలు	కొబ్బరి తోటలు (3 సం॥ లకు)	రు. $31\frac{1}{2}$ కోట్లు
3.	80 వేలు	చెరుకు	రు. 12 కోట్లు
4.	1 లక్ష ఎకరాలు	పొగాకు	రు. 10 కోట్లు
5.	25 వేల ఎకరాలు	అరటితోటలు	రు. 6 కోట్లు
6.	50 వేల ఎకరాలు	మిర్చితోటలు	రు. 10 కోట్లు
7.		చింత, మామిడి, పనస, జీడిమామిడి, సపోటా, బొప్పాయి, కందిపేలు పగయిరా	రు. 5 కోట్లు
8.		వసుపు, విత్తు నారింజ, బత్తాయి వగైరా	రు. 6 కోట్లు
9.	20 వేల ఎకరాలు	కాయగూరలు	రు. 2 కోట్లు
10.		పసుపులు, పీచు పూరిండ్లు, ఫ్యాక్టరీలు, మత్స్య పారిశ్రామికుల నావలు, వలలు, గొర్రెలు మొదలైనవి చేసేవారి మగ్గాలు వగైరా అన్నీ కలిపి	రు. 10 కోట్లు
		మొత్తం నష్టం	రు. 120,00 00,000.లు

కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వెంటనే కదిలి పేదలకు రైతులకు వెంటనే తక్షణ సహాయం చేయవలసిన. ఇంప్లిమెంటరీ యిచ్చిన వారికి తక్కువ సాధారణ పోగొట్టుకున్నవారికి సహాయం చేస్తూనే వెంటనే రైతాంగానికి పనిముట్ల సహాయం చెయ్యాలి. తిరిగి రైతులకోసం ఎకరానికి రు. 200/-లు ఇవ్వవలసినవి. రు. 500 లు అప్పు గానూ యివ్వవలెను చేయవలసిన తుఫాను తాకిడి యిస్తూన్న సహాయమే కొన్ని గ్రామాలలో ప్రభుత్వం ఇంతకంటే యివ్వలేకుండే రైతులు వెంటనే ప్రభుత్వంవారు అప్పుగానివ్వగలిగితే బాగుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున తుఫాను వ్యవసాయాలు జిల్లాలో రైతాంగం కోలుకొనుటకు విస్తారంగా సహకరించి చేయుట ఎరువులు అందించేటట్లు చెయ్యాలి. ప్రభుత్వం ఈ ప్రతినిధివర్గం విజ్ఞప్తులను కోరుచున్నది.

అటవీ బంజరు సాగుదార్ల అరెస్టు

సోఫ్ తాలూకాలో

సోఫ్, నవంబరు 18

అదిలాబాద్ జిల్లా సోఫ్ తాలూకా ఖిమ్మాపూర్ గ్రామ వ్యవసాయ కార్మికులు 20 మంది ఈ నెల 13 వ తేదీన అటవీ బంజరులో ప్రవేశించి నారుకు లాయుటకోసం విత్తనాలు వేస్తుండగా, అటవీశాఖవారు పోలీసులను తీసుకొచ్చి ఐదుగురిని అరెస్టు చేయించారు. అరెస్టు చేసిన వారిని సోఫ్ పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్ళారు.

ఈ అరెస్టులను నిరసిస్తూ దాదాపు వేయి మంది రమ్మాపూర్ గ్రామ ప్రజలు నిరసన ప్రదర్శనచేశారు. ఈ ప్రదర్శనలో మహిళలు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతరం అక్కడ సందర్శనకు వచ్చిన ఆంధ్ర సంఘాలకు అటవీశాఖ వారి జులుం నశించాలని ప్రదర్శనలు నినాదాలిచ్చారు.

శ్రీయుతులు నల్లకృష్ణారెడ్డి, అవధ్ పాషా, మహమ్మద్ ఇమామ్. బద్దం నరసింహులు. మంగళిదాసరిలింగం పడిగెలగంగారెడ్డి, బి. గంగా, కంతిరోతురెడ్డి. దిగ్గసంటి అరెస్టు తదితరులు అరెస్టయినవారిలో గలరు.

ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభ సన్నాహాలు

గుంటూరులో

గుంటూరు, నవంబరు 18

1970 జనవరి 19 వ తేదీనుండి 25 వ తేదీవరకు గుంటూరులో జరుగనున్న అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 28 వ మహా సభలను విజయవంతంగా నిర్వహించుటకు వివిధ కార్మిక సంఘాలు 'కార్యక్రమాలను రూపొందించుకుంటున్నవి. కార్మిక సంఘ కార్యకర్తలు సూతనోత్సాహంతో కదులుకున్నారు.

ఈ సందర్భంలో 14 వ తేదీ పట్టణ ట్రేడ్‌యూనియన్ కార్యకర్తల సమావేశం శ్రీ కనుపర్తి నాగయ్య అధ్యక్షతన జరిగింది.

ఎ.సి.టి.యు.ని అధ్యక్షులు శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ, పట్టణ పురాన కార్మిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ కూనపరెడ్డి చెన్నయ్యలు మహాసభ ప్రాముఖ్యాన్ని నిర్వహించవలసిన కార్యక్రమాలను వివరిస్తూ ప్రసంగించారు.

15 వ తేదీన ఐ.యన్.టి.యు.సి. వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో ఐ.ఎన్.టి.యు.సి. వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. శ్రీ జోశ్యభట్ల మహాసభ ప్రాముఖ్యాన్ని వివరించారు.

ఆదేరోజు ఆంధ్రప్రదేశ్ టి. డి. టి. సి. లేబర్ యూనియన్ కార్యకర్తల సమావేశం జరిగింది. శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

LETEST COMMUNIST PARTY PUBLICATION

SITUATION AND FURTHER TASKS OF THE PARTY IN CZECHOSLOVAKIA

Report by: Dr. Gustav Husak.

Demy 8 vo pp. 56 Price Rs. 1-00

When the troops of the five Warsaw Treaty countries entered Czechoslovakia on 20 August 1968, there was confusion in our country. It had always been taken as axiomatic that no socialist contry would invade or attack another coutnry. This conception had been rudely shattered by the Chinese aggression on India in 1962, and therefore people were dismayed when the imperialist press cried out that a "Similar" event has occurred in Czechoslovakia.

In this report delivered on 25 September 1969 to the CC of the CPCz Gustav Husak gives the background and events that led to the action of 20 August. The revelations hemakes of the evasions of Dubcek and others during the crucial days and their surrender to right-opportunism make crystal clear that the so-called aggression was but fraternal aid to one socialist country by others in order to preserve and maintain its socialist gains.

The organisational decisions taken by this meeting on sure that this kind of "history" will not repeat in Czechoslovakia - and if proper lessons are learnt, elsewhere also.

Order From:

PEOPLE'S PUBLISHING HOUSE (P) Ltd.,
Rani Jhansi Road :: New Delhi 55
or
Your local Book shop

విశాలాంధ్ర

1969 నవంబరు 19 బుధవారం

అభివృద్ధి నిరోధకుల ఓటమి

సిండికేట్ వర్గం చీలిపోయిన తర్వాత ఎదుర్కొన్న మొదటి పరీక్షలో ప్రధానివర్గం గణనీయమైన విజయం పొందింది.

రాబర్ట్ సభ తదంతంపై మితవాద కూటమి ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానం, అభిశంసన రూపం ధరించి ఓటింగ్ జరిగి, 140 ఓట్లను మాత్రమే సంపాదించుకున్నది. ఇదుకు ప్రతిగా ప్రధానివర్గం, ఉభయ కమ్యూనిస్టు గ్రూపులు, డి. యం. కె. తదితర వర్గాలు కలిసి తీర్మానానికి వ్యతిరేకంగా, 306 ఓట్లు పొందాయి.

సిండికేట్ వర్గం, బాహాటంగా స్వతంత్ర, జనసంఘాలతో చేతులు కలపటం ఈ ఓటింగ్ ద్వారా వెల్లడైన ప్రముఖ అంశం.

ఇలాంటి కూటమి ఏర్పడనున్నదని మేము మొదటినుండీ చెబుతూ వచ్చాము రాష్ట్రపతి ఎన్నికకు ముందే స్వతంత్ర, జన సంఘాలతో శ్రీ నిజలింగప్ప రహస్య సమాలోచనలు జరిపారు. ఆ విషయాన్ని బాహాటంగా అంగీకరించక, సిండికేట్ వర్గం దాచి పెడుతూ వచ్చింది. ఇప్పుడా ముసుగు తొలగిపోయింది.

రాబర్ట్ సభలో భారత్‌ను అవమానించిన పాకిస్తాన్, ఇరాన్, జోర్డాన్ వంటి దేశాలపై ఆగ్రహం ప్రదర్శించవలసిందిపోయి, భారతప్రభుత్వ వైఖరిపై ఈ కూటమి దాడిచేస్తున్నది. సామ్రాజ్య వ్యతిరేకస్వభావం కలిగిఉన్నదృష్ట్యా ఆ సభలో భారత్ పాల్గొన్నదన్న వాస్తవాన్ని ఈ కూటమి దాచిపెడుతోంది. అవమానకరమైన అహ్మదాబాద్ మతకలహాల ఫలితంగానే, పాకిస్తాన్‌వంటి దేశాలకు మనపై దుష్ప్రచారంచేసే వీలుచిక్కిందనే నిజాన్ని ఈ కూటమి ఉద్దేశపూర్వకంగా తొక్కిపెడుతున్నది. భారత్‌ను అవమానించిన దేశాలు సామ్రాజ్యవాద అనుకుల దేశాలనే విషయమూ మరచిపోరాదు.

స్వతంత్రపార్టీ ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని, జనసంఘ్, సిండికేటువర్గాలు బలపరచడంలో ఆశ్చర్యంలేదు. వామపక్షాలకు చెందిన పి. యస్. సి. సభ్యులుతప్ప, యస్. యస్. పి. సభ్యులు కొందరూ ఈ తీర్మానాన్ని బలపరచటమే విచారకరం యస్. యస్. పి. లోని ఒక వర్గం ఈ తీర్మానానికి ఓటుచేయక తమ ప్రత్యేకతను, నిజాయితీని నిలబెట్టుకోవటం హర్షణీయం.

ప్రధాని వర్గంతో వామపక్ష పార్టీలకు తీవ్రమైన విభేదాలున్నాయి. ఒక్క బ్యాంకుల జాతీయకరణ చర్యను మాత్రం చేసి, దశాంశ పథకంలోని ఇతర అంశాల విషయంలో ప్రభుత్వం తాత్సారం చేస్తున్నది. బ్యాంకుల జాతీయకరణ సత్ఫలితాలు పేద ప్రజానీకానికి ఇప్పటికీ లభించటంలేదు. ఇలాగే ఇంకా ఎన్నో అంశాలున్నాయి.

కాగా, సిండికేటు, స్వతంత్ర, జనసంఘాలు, మితవాద కూటమిగా ఏర్పడ్డది, ఈ పాటి చర్యలను కూడా వ్యతిరేకించేందుకే. రాజకీయ, ఆర్థిక, సాంఘిక రంగాలలోని అభివృద్ధి నిరోధక శక్తులన్నిటికీ ఈ కూటమి ప్రతిబింబం.

కనుకనే ఈ కూటమి ఏ పరిస్థితులలోనూ అధికారంలోకి రాకూడదనే పట్టుదలతో, ఉభయ కమ్యూనిస్టు గ్రూపులు, డి. యం. కె. తదితరవర్గాలు ఈ వాయిదాతీర్మానంపై ప్రభుత్వంతో కలసి ఓటుదేశాయి. ఈ ఘటన తర్వాతనైనా యస్. యస్. పి, పి. యస్. పి. పార్టీల సభ్యులు తమ వైఖరిని పునరాలోచించుకోవటం అవసరం.

అనుకున్నదానికంటె తమను ఎక్కువసంఖ్య బలపరచిందనే ధీమాతో ఇందిరాగాంధివర్గం, అలసత్వం ప్రదర్శించినట్లయితే అది చాలా హానికరం. మితవాద కూటమిబలం పార్లమెంటులోని వారి సంఖ్యాబలానికే పరిమితంకాలేదు. రాజకీయ, ఆర్థిక రంగాలలోని స్వార్థపర గుత్తవర్గాలన్నీ ఈ కూటమికి అండదండలిస్తున్నాయి. ఆర్థికరంగంలో ఈ దుష్టశక్తులపట్టును తొలగించేందుకు సమర్థవంతమైన చర్యలనుతీసుకుంటేనే ప్రధానివర్గం నిలబడగలదు.

వామపక్ష పార్టీల తోడ్పాటు లేనిదే, ప్రధానివర్గం ఈ పని చేయలేదు. నిర్దిష్టమైన కనీసకార్యక్రమానికి కట్టుబడి, చిత్తశుద్ధితో ఆచరిస్తేనేతప్ప వామపక్షాలతోడ్పాటు ప్రధానికి లభించదు.

కనుక కాంగ్రెసుపార్టీలోని తమ సంఖ్యా బలంతోనే సంతృప్తిపడక ఇందిరాగాంధివర్గం ఈవాస్తవాన్ని గుర్తించగలదనే ఆశిస్తున్నాము.

పెనుతుపాను వలన పశ్చిమ గోదావరి జిల్లాలో రు 130 కోట్లకు పైగా నష్టం

జిల్లాలో పర్యటించిన కమ్యూనిస్టు ప్రతినిధివర్గం నివేదిక

ఇటీవల తుపాను వచ్చినప్పుడు పశ్చిమగోదావరి జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గం చింతలపూడి తాలూకా దర్శిపోగూడెంలో సమావేశమైవున్నది. 8 వ తేదీ ఉదయం గారివాన మొదలై దర్శిపోగూడెంలోనూ దగ్గరలోవున్న వివిధగ్రామాలు లోను వందల కొద్దీన నష్టాలు కమిటీ సభ్యులు స్వయంగాచూశారు. దర్శిపోగూడెంలో మిర్చిరోజులను విజయరాయిలో ఆరటి విగైరా తోటలను రెండుగ్రామాలలోను వరిచేలను సందర్శించిన నిష్టాలుచూసి జిల్లాలో వచ్చిననష్టం ప్రత్యక్షంగాచూసి ప్రకటించిన శ్రీ సంకు అప్పారావు (రాష్ట్ర) రైతుసంఘ నాయకులు) యం. వి. ఎస్. కపర్ది (రాష్ట్ర) కార్మిక సంఘ నాయకులు) ఇందుకూరి సుబ్బరాజు (జిల్లా కమ్యూనిస్టు నాయకులు)లను కమిటీగా సందర్శనలో వెయమించారు

10, 11 తేదీలలో యీ ప్రతినిధి వర్గం జనులు దేని ఎలూరు, తాడేపల్లిగూడెం, భీమవరం, నరసాపురం, తణుకు, కొవ్వూరు తాలూకాలలో బాగా సుమారు మూడువందలమైన గ్రామాలను సందర్శించి నష్టాలకి గురియైన వైనం, ప్రదేశాలు చూశారు. వారు సర్వ్ చేసిన తర్వాత తాము కళ్ళారా చూచిన వాస్తవాలను వివరించారు.

130 కోట్లు నష్టం

పశ్చిమ గోదావరిజిల్లాను ఆవ్ని రూపాలలోను యీనష్టం సుమారు 130 కోట్ల రూపాయలుకంటుంది. యీనష్టం నుండి జిల్లా రాలకొన్ని దిగ్గడ్డ వరకూ కోలుకోలేదు. రోడ్లు ప్రక్కన చేలలో వున్న ప్రహ్మాండమైన చింత, మామిడి చెట్లుమొదలైనవి, జిల్లా వివిధమూలల్లో యీవృక్ష సంపద నష్టం ఎంత అనేదంగ జరిగినదో అంతా స్వయంగాచూచి చెప్పడం సాధ్యంకాని విషయం. ఉదాహరణకు ఒక విషయంచూస్తే చాలు. యీనష్టం అర్థం అవుతుంది. నాలుగువైపులా దూరం మాత్రం ఉన్న తమ పెదవేగి మధ్య సంతతి ప్రహ్మాండమైన చెట్లుమొదలైనవంటే జిల్లాలో యీ వృక్ష సంపద నష్టం ఎంతో అర్థం కాగలదు.

ఈ జిల్లాలో గోదావరి, కృష్ణా ఆనకట్టల మూలంగా సుమారు 5 లక్షల ఎకరాల వరకు సాగు అవుతుంది. ఇటీవల జిల్లాలోని మెట్ట ప్రాంతాలలో యిటీవల గొట్టపు బావులు మొదలైనవి వేసి సాగు విశేషంగా అభివృద్ధి చేశారు. ఇటీవల సాగు అయిన భూముల లెక్కలన్నీ ప్రభుత్వానికి చేరలేదు. అందువలే మెట్ట ప్రాంతాలలో కూడా 3 లక్షల ఎకరాల వరి సాగుకావస్తున్నది. మొత్తం 8 లక్షల ఎకరాలలోను ఇనంగి, ఐ. ఆర్.-8 మొదలగు త్వరలో కోతకు వచ్చే ధాన్యాలు నండిపోయాయి. ఇందులో చాలావరకు రైతులకు దక్కినవి. యీ నందర్భంలో కూడా కొన్ని ప్రదేశాలలో నష్టం జరిగింది. ఉదాహరణకు ఆకివీడు జానపదకవి విద్యాసాగరం ఎం.ఎల్.ఎ. శ్రీ కృష్ణారెడ్డి కుసుమేశ్వరరావుకే 30 ఎకరాలు ఐ. ఆర్.-8 కోసిన చేను నడమీద వున్నది. ఇదే విధంగా పెదనిండ్రకొలను గ్రామంలో ఐ. ఆర్.-8 నవంబరు 7 వ తేదీన సంభవించిన తుపాను నష్టాల వివరాలను సేకరించుకుని పశ్చిమ గోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి ప్రతినిధివర్గం శ్రీ సంకు అప్పారావు, ఎం. వి. ఎస్. కపర్ది, శ్రీ ఇందుకూరి సుబ్బరాజు జిల్లాలో పర్యటన జరిపారు.

వారి పర్యటనలో సేకరించిననష్టాల వివరాలు అందనా వేయగా జిల్లాలో రు 130 కోట్లకు పైగా నష్టం సంభవించినట్లుగా తేలింది.

తుపాను బాధితులకు సత్వర సహాయం చేయాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు.

పూర్తిగా నాశనమైంది. యీ గ్రామంలో కూడా ఐ. ఆర్.-8 పనలు కొట్టుకు పోయినవి. ఐ. ఆర్.-8 వనమీదవున్నా చేనుమీదవున్నా వరి కిరావని చెప్పారు. గారివానకు నిండిపోయిన చేలలోని గింజలు మూడువంతులు రాలిపోయినవి యీ నిండిన్న చేలు గడ్డికి తప్పదేనని ఎనికిపాడు రైతులు అన్నారు. గారి వాన పోయి అయిదురోజులు అయినా జిల్లాలో యే మూల చూసినా చేనిండా నీరు కనిపిస్తున్నది.

ముసుగుపొల్యల ప్రమాదం

దీనికి కారణం కొల్లేరు నిండుగా వున్నది. ఎర్రకాల్వ, తమ్మిలేరు, లోకంపల్లి ముసుగు కాల్వ, వందలాది ముసుగుకాల్వ తగ్గేశ్వరం ముసుగు కాలువ, గునుపూడి ముసుగుకాల్వలన్నీ నిండుగా ప్రవహిస్తున్నాయి ఇందువలన మేము ఏలూరులో ఐయిదేరి ఏలూరు తాలూకా; తాడేపల్లిగూడెం, భీమవరం, నరసాపురం, తణుకు, తాలూకాలలో ఎక్కడికి వెళుతున్నా రోడ్లు కిరువక్కల పడిపోయినచేలు నీళ్లలోమునిగిఉండటం కనిపించింది.

ఇప్పుడిప్పుడే యీ ముసుగుపీట తీసే అవకాశం లేదు. ఏతేపురం, పెదపంత్ర కొనను, ఆకివీడు, మొదలగు గ్రామాలలో 15 రోజులనుండి నేల వరకు యీ ముసుగుపీట తీయలేదని చెప్పారు. అందువలే కొల్లేరును ఆనుకొనియున్నవి ఏలూరు, తాడేపల్లిగూడెం భీమవరం తాలూకాల్లో నాల్గో వంతు పంటమీద దక్కదని చాలామంది రైతులు చెప్పారు. యీ గ్రామాలలో పైరు నీటిలో మునిగి వుండుటవలన గురకలు (ఒక రకమైన చేపలు). మదలు (ఒక రకమైన పక్షులు) గింజలు తినివేస్తాయి. కొల్లేటి గ్రామాల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. గత తుపాను అప్పుడే యీ ప్రాంతపు రైతాంగం అంతా నష్టమైన నష్టాలకు లోనయ్యారు. తిరిగి ఇప్పుడు తమ కళ్ళముందు కనబడుతున్న యీ భయానక దృశ్యాన్ని చూసి నోటీ చేముబలు తోడక అందోళనతో అల్లడిల్లి పోతున్నారు.

ఉదాహరణకు భీమవరం తాలూకా కొల్లమరు గ్రామం పరిస్థితి చూస్తే అర్థం అవుతుంది. కొల్లమరు చుట్టు రైతాంగం తమ కోసిన స్థితిని తహసీల్దార్‌గారికి చెప్పుకోవాలని ఆకివీడు వచ్చారు. తహసీల్దారు వారిని కలవలేదు మేము ముగ్గురం ఆకివీడు నిడదోలు వర్గం ఎం. ఎల్. ఏ శ్రీ కృష్ణారెడ్డి కుసుమేశ్వరరావు ఆకివీడులో గారివానకు దెబ్బతిన్న పేద్రవశానీకం కొబ్బరిమొక్కల ప్రాంతాలు పరిశీలించడానికి వచ్చి తమ దాతకరమైన పరిస్థితిని వివరించాడు. మేనెలలో వచ్చిన తుఫానుకన్నా తుపాను రెండవ పంటనంతా నష్టపరిచింది. ఆ గారి వారకు ప్రభుత్వం యిస్తానన్న సహాయం బాధా రైతులకు ఇంతవరకూ అందనేలేదు ఇప్పుడు తుపానువచ్చి మొదటిపంట తాలూకు 31 వేల 8 వందల ఎకరాలలోని పంటను సర్వనాశనం చేసింది, అసలు పొలాలలో యేమి కోయరాదనిపనే లేదని చెప్పారు. ఇప్పుడు తమ గ్రామం చెన్నాలంటే కాయిదీర సాధ్యపడదని పరిస్థితులు పోయిన తమవాత ఒక వ్యక్తిని తప్పక రావలెనని మరీమరీ కోరారు. గ్రామంలోనే మీరు రాదాలు మినహా పెంకిటిళ్లలోనూ అన్ని యిళ్ళు నష్టపడినవని చెప్పారు. తుపాను నష్టాలు తయారు చేయుటకు ప్రభుత్వం కనుగొనగానే పంపించిన ఫారం ఆయన పరిశీలన వరకూ లెక్కలు వ్రాయలేని పద్ధతిలో ఉన్నవని చెప్పారు. మొదట ఫారం 1 కి మ. 2 లు ఇస్తేనాకంటె పెట్టుకుంటారని చెప్పారు. మొత్తం కొల్లేరు ఒడ్డునున్న గ్రామాలన్నీ యిలాగే ఉన్నవి. అన్ని గ్రామాల పేరు ఉదహరించుటకు సాధ్యంగాదు. కాబట్టి మేము చూసిన లిస్టు ఇందులో గ్రామములేవు.

సముద్రతీర గ్రామాల దుస్థితి

సముద్రపు తీరగ్రామాలస్థితిగూడా పై విధంగానే ఉన్నది. పెన్న కొట్టివచ్చినది. ముసుగుగాలువ పీట క్రిందికిపడ్డటంవలన యీ ముసుగుపీట ఉప్పునీళ్ళ కలసి చేలలో నిలబడి పోయింది. మొగల్తూరు (నరసాపురం తాలూకా) దక్షిణద్వీపతాలూకాలలో 14 వేల ఎకరాలలో వంట అవటం కొయ్యవలసిన పనేలేదని చెప్పారు. ఈ విధంగా మొత్తం వరిచేలన్నీ ఆపాదమైన నష్టంలో చిక్కుకున్నవి. నరసాపురం తాలూకా తూర్పుడాలో రైతులు ఎకరానికి 10 బస్తాలధాన్యం నష్టపడుదని చెప్పారు యీ విధంగా వరిపైపడి పూర్తిగా పోయేచేట ఎకరానికి 10 బస్తాలుపోయేవి. ఎకరానికి 4, 5 బస్తాలు పోయేవి మొత్తంగాచూస్తే ఎకరానికి సగటున 10 బస్తాలు నష్టంవస్తుంది. 8 లక్షల ఎకరాల వరిసాగులో ఒకలక్ష ఎకరాలు తినివేసిన 7 లక్షల ఎకరాలకు 70 లక్షల బస్తాలు ధాన్యం నష్టం. వీటిలో అంత్యంగా పాడయిపోనవే

[మిగతా 3 వ పేజీలో]

పొదిలి తాలూకాలో బంజరు పోరాటం

పలుగ్రామాల్లో వందలాది ఎకరాలు ఆక్రమణ

పొదిలి, నవంబరు 18

నెల్లూరుజిల్లా పొదిలి తాలూకాలోని 60 గ్రామాలనుండి రాదాపు వేయిమంది పేద రైతులు, వ్యవసాయ కార్మికులు ఆర్డీఓ ఆఫీసు 31 వ తేదీ తాలూకా ఆఫీసుముందు పికెటింగ్ చేశారు.

అంతకు ముందు వీరంతా, ఎర్రబెలాదాడ చేబూని పట్టణంలో పూరేగింపు జరిపారు.

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం తరపున తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించబడింది. వివిధ గ్రామాలు చెందిన బంజరు సమస్యలపై ఆర్జీలుకూడా సమర్పించబడినవి.

ఈ పోరాట కార్యక్రమానికి శ్రీయుతులు యస్. కాశిరెడ్డి, యస్. వీరాస్వామి, వి. బాబు, ఏ. హేలకొండయ్య తదితరులు నాయకత్వం వహించారు.

తహసీల్ దార్ కార్యాలయంలో మూల నడి వున్న ఆర్జీలు వెంటనే పరిష్కరిస్తానని నర్వే నెంబర్లు అందరికీ అందేటట్లు పుంజునట్లు చేస్తానని గ్రామాలలో ఎర్పరచే బంజరు సంరక్షణ సంఘాలలో వ్యవసాయ కార్మికులకు ప్రాతినిధ్యం వుంటున్నట్లు చూస్తానని తహసీల్దారు జవాబు చెప్పారు.

గ్రామాలలో ప్రచారం

నవంబరు 1 వ తేదీ నుండి తాలూకాలో రాదాపు 30 గ్రామాలలో వ్యవసాయ కార్మికులు కదిలారు.

కార్యకర్తలు 60 గ్రామ పీటింగుల ద్వారా వ్యవసాయ కార్మికులను, పేదరైతులను సమీకరించి బంజరు ఆక్రమణ కార్యక్రమం నాగిస్తున్నారు.

గుండ్ల సముద్రంలో

గుండ్ల సముద్రం గ్రామంలో 150 ఎకరాల బంజరును కైత్రస్తులు ఆక్రమించినారు చేస్తున్నారు.

పెదారకట్ల గ్రామంలో 180 ఎకరాలు ఆక్రమించి సాగుచేసి పైరువేశారు.

నిద్దవరంలో 300 ఎకరాలను వ్యవసాయ కార్మికులు ఆక్రమించారు. గానుగ పెంట పోరంబోకు భూమిని రాయవరం గానుగ పెంట వ్యవసాయ కార్మికులు వందలాది ఎకరాలు చెట్టుపుట్టాలొట్టి సాగుకు పూనుకున్నారు.

ముసిగపాడు గ్రామంలో చెరువుకింద 35 ఎకరాలను వ్యవసాయ కార్మికులు గల్లు పెట్టి సాగుకు పూనుకున్నారు.

చింత గుంపల్లో 140 మంది వ్యవసాయ కార్మికులు 40 మంది, పేద రైతులు200 ఎకరాలు బంజరు ఆక్రమించారు.

నిద్దవరం, విజయలక్ష్మిపురం, కుచిపూడి, తూమళ్ళ, ఉప్పరపాలెం, గొల్లపాలెం, పలవ నూతల, రాయవరం, చింతగుంట, ముసగపాడు, చిరికడప, వెలిగండ్ల మొదలగు గ్రామాలలో జరిగిన సభలు, గ్రూపు మీటింగులు జరిగాయి. నిద్దవరం, చింతగుంట గ్రామాలలో కమిటీలు ఎన్నుకున్నారు.

14వ తేదీ పొదిలికి జిల్లాకలెక్టరు వస్తారని తెలిసి, వివిధ గ్రామాలనుండి వ్యవసాయ కార్మికులు, పేదరైతులు ఎన్నడూ లేని సంఖ్యలో వచ్చారు. ఎక్కడ గ్రామాల నుండి 300 మంది తహసీల్‌దారుకు ఆ రోజు ఆర్జీలు సమర్పించడం జరిగింది.

ప్రత్యేక నిధుల ద్వారా బంజరు పట్టాల మంజూరు కార్యక్రమం కొనసాగించబడుతుందని తహసీల్‌దారు చెప్పాడు.

రాజమండ్రి చుట్టుపల కార్మిక సంఘ సమావేశం

రాజమండ్రి, నవంబరు 18

రాజమండ్రి సిగార్ (చుట్టల) వర్కర్స్ యూనియన్ వార్షిక సభ ఈ నెల 9 వ తేదీ శ్రీ పొట్టి శ్రీరాములు గ్రంథాలయంలో పట్టణ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ ఏ. వి. రమణయ్య అధ్యక్షతన జరిగినది.

ప్రారంభంలో డాక్టరు డాక్టర్ హుస్సేన్, విశిష్టాంధ్ర కాలేజి డా॥ హోమన్ ట్రేడ్ ట్రేడ్‌యూనియన్ నాయకులు యస్. సత్యనారాయణరెడ్డి, ముగ్గురు, మరో సిగార్ వర్కరు మరణం పట్ల సంతాపం తెలియజేస్తూ 2 నిమిషాలు మౌనం పాటించుతూ వారి కుటుంబాలకు సంతాపసానుభూతులు తెలియజేస్తూ తీర్మానించారు.

శ్రీ అంబళ్ల సూర్యారావు సభను ప్రారంభించారు.

సదస్యక్షులు, శ్రీ ఏ. వి. రమణయ్య కార్మికులహక్కులు గురించి చైతన్యంతో పోరాడాలనీ, సిగార్ (చుట్టల) వర్కర్లకు పాప్పు అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు చట్టం అమలుపరచుకునేందుకు కృషిచేయాలనీ, యీ విషయములో సిగార్ వర్కర్సుకి పట్టణ కార్మికసంఘాల సహకారం వుంటుందని వివరించారు.

నూతన కార్యవర్గంగా క్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షులుగా శ్రీ సోమరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీ ముప్పన సూర్యారావు, కార్యదర్శిగా, శ్రీదాబూరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ నక్కిన సూర్యారావు, కోశాధికారిగా, శ్రీ వాగాది రమణ, మరొక 6 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

సభలు - సమావేశాలు

కర్నూలుజిల్లా హిందీ ప్రచారక మండలి అత్యవసర సర్వసభ్య సమావేశం ఆళ్ళగడ్డ జూనియర్ హిందీ పండిట్స్ ట్రయినింగ్ కాలేజీలో ఈ నెల 23 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు జరుగుతుంది.

సంఘం చురుకుగా పన్నాహాలు చేస్తున్నది. మహాసభాధ్యక్షులుగా శ్రీ బలిశెట్టి అప్పారావు (రాష్ట్ర పేపర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు) సభాధ్యక్షులుగా సభ్యులు శ్రీ చిట్టూరి ప్రభాకరరావు, వక్తలుగా శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ (జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి), శ్రీ జి. ఎస్. దాలాడిదాస్, శ్రీ ఏ. వి. రమణయ్య, శ్రీ వడాల రామారావు వ్యవహరిస్తారు.

జిల్లామాస్టర్ స్పిన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షి కార్యదర్శులు శ్రీ అడ్డేపల్లి నాగేశ్వరరావు, శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ, జిల్లాలేబర్ ఆఫీసర్‌గార్లను మహాసభకు ఆహ్వానించుచున్నట్లు ఆహ్వానసంఘం వారు ప్రకటిస్తున్నారు.

ఢిల్లీ ఎ. ఐ. సి. సి. కి 47 మంది ప్రతినిధులు

హైదరాబాద్, నవంబర్ 17

ఢిల్లీలో నవంబర్ 22, 23 తేదీలలో జరిగే ఎ. ఐ. సి. సి. సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్‌లోని 63 మంది సభ్యులలో 47 మంది హాజరవుతున్నారని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ తెలియజేశారు.

ఎన్నికయిన సభ్యులేకాక నామినేటెడ్ సభ్యులు కూడా ఎక్కువ సంఖ్యలో సమావేశానికి హాజరవుతారని ఆయన అన్నారు. కాంగ్రెసులో చీలిక రాష్ట్ర రాజకీయాలపైన, ప్రభుత్వంపైన, ఎ. ఐ. సి. సి. పై పడిన పెద్ద ప్రభావాన్ని కలగజేయదని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెసుపార్టీ కార్యక్రమాలను, విధానాలను, ప్రజలకు కాంగ్రెసుపార్టీ ప్రతిపాదించి వివరించి దృఢనిశ్చితిలో వుండాలని అన్నారు.

ఢిల్లీ ఎ. ఐ. సి. సి. సమావేశానికి శ్రీ సంజీవరెడ్డి, పి. వెంకటసుబ్బయ్య, వంగ్రాయ నాయుడు, డి. సి. కొండయ్య, సి. రామమోహనరెడ్డి, వి. యస్. సుబ్బరాజులు హాజరు కావలసి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

నవంబరు 20 న బి. పి. సి. సి. సమావేశం

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశాన్ని అధ్యక్షులు శ్రీ ఎ. కె. పాటిల్ నవంబర్ 20 వ తేదీన ఏర్పాటు చేశారు.

పి. సి. సి. సభ్యులు 12 మంది అధ్యక్షులకు సమర్పించిన రిక్విజిషన్ ప్రకారం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని పి. సి. సి. సభ్యులందరిని రిక్విజిషనిస్టులుకోరారు.

ప్రజాభిమాన సేకరణ వారం

ఉపాధ్యాయ నాయకుల విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 18

నవంబరు 24 నుండి, 30 వ తేదీ వరకు ఉపాధ్యాయుల కోర్కెలపట్ల ప్రజాభిమానాన్ని సేకరించేందుకు కృషి చేయాలని డిసెంబరు రెండవ వారంలో దీర్ఘకాల సమ్మెకు తయారు కావాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేస్తూ, యునైటెడ్ యాక్షన్ కమిటీ తరఫున శ్రీయుతులు పి. శ్రీ రామ్మూర్తి, సింగరాజు రామకృష్ణయ్య, వి. విజయరామరాజు నేడొక ప్రకటన చేశారు.

వారు తమ ప్రకటనలో ఇలా తెలియజేశారు:

ఐక్య యూనైటెడ్ ఫ్రంటు ఉపాధ్యాయులు యీనెల 12 వ తేదీన సమ్మె చేశారు. అక్కడక్కడా సమ్మెను విచ్ఛిన్నం చేయబూనిన కొందరు స్వార్థపరులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు ఇంత పెద్దస్థాయి సమ్మె జరిగినా ఎవరికీ నష్టం కలగలేదు —

గత్యంతరం లేక డిసెంబరునెల రెండవ వారంలో దీర్ఘకాలిక సమ్మెచేయాలని యునైటెడ్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది. అంతకు ముందుగా ప్రజాభిప్రాయము, ప్రజలయొక్క అభిమాన సేకరణకై ఈ నెల 24 నుండి 30 వరకు వారం రోజులు ప్రజాభిమాన సేకరణ వారం జరపాలని కూడా యు.ఎ.సి. నిర్ణయించింది.

25 వ తేదీన హైదరాబాద్‌లో రాజభవన్ వద్దన ఉన్నతాధికారుల కార్యాలయాలవద్దన ఉపాధ్యాయులు ధర్నాలు చేసి మెమోరాండం సమర్పిస్తారు. ఈ కార్యక్రమాన్ని కార్యకర్తలు విజయవంతం చేయాలని ప్రజలకు కొఠారి కమిషన్ సెమినార్ స్కీమును అమలుపరచాలని వారు ప్రజలను కోరారు.

గుంటూరు సిటీ హోటల్ వర్కర్స్ సంఘ సమావేశం

గుంటూరు, నవంబరు 18

సిటీ హోటల్ వర్కర్సు యూనియన్ సర్వసభ్య సమావేశం 15 వ తేదీ రాత్రి యూనియన్ కార్యాలయంలో జరిగింది. సమావేశానికి శ్రీ టి. కె. రామమూర్తి అధ్యక్షత వహించారు.

పట్టణ కార్మికనాయకులు శ్రీ కనపర్తి నాగయ్య 1970 జనవరి 19 వ తేదీనుండి 25 వ తేదీ వరకు గుంటూరులో జరుగనున్న అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు మహాసభల ప్రాముఖ్యత, హోటల్ వర్కర్స్ యూనియన్ పునర్నిర్మాణావశ్యకతను వివరిస్తూ ప్రసంగించారు.

యూనియన్ కార్యదర్శి శ్రీ కె. రామారావు ప్రభుత్వం నియమించిన కనీస వేతనకమిటీలు, ప్రభుత్వ నిర్ణయాలు అమలు జరుపుటలో జరుగుతున్న లోపాలను వివరించారు.

అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా శ్రీ వి. కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ యు. లు టి. కె. రామమూర్తి శ్రీ రఘునాథ్ లు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. రామారావు, సహాయ కార్యదర్శులుగా శ్రీ యు. జి. గోపాలరావు, యు. దాసప్పయ్య కోశాధికారిగా శ్రీ కె. వెంకటరావు నియోగ మరో 14 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

సత్యాగ్రహులకు ఘనస్వాగతం

మామకోట తాలూకా జయ్యారంలో

మామకోట, నవంబరు 18

పశ్చిమగోదావరి జిల్లా మామకోట తాలూకా జయ్యారం గ్రామంలో బంజరు పట్టాలకొరకు సత్యాగ్రహంచేసి జైలుకెళ్ళి విడుదలయి వచ్చినవారికి 12 వ తారీఖున మామంగా సత్కరించారు.

సత్యాగ్రహంచేసి జైలుకెళ్ళి వచ్చిన వారికి గ్రామం వెలుపలనే పూలదండలతో ఆహ్వానం చెప్పారు, రాదాపు 400 మంది ప్రజలు వారిని పూరేగింపు జరిపారు.

రైతులకు ఎరువులు అందని దుస్థితి

— ఆళ్ళగడ్డ తాలూకాలో

ఆళ్ళగడ్డ నవంబరు 18

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డ వ్యవసాయదారుల కొరకు నెస్టెండు మామంగా కొవ్వూరు వెళ్ళటం జరిగింది తరువాత ఉద్రవం వ్యవసాయదారుడు ఈ ఆఫీసు దాక్షి అదనంగావున్నది. ఆఫీసులో వున్న 70 బస్తాల నల్లేటు రైతులకు విక్రయం చేయుటలేదు కొవ్వూరు వెళ్ళిన అధికారి ఎరువులను పంపించిన రిక్షాను స్వాధీనం చేయలేదనే కారణం చెప్పటం జరుగుతూంది రైతులు గత్యంతరం లేక ప్రభుత్వపు రేటు రు.25/- వుండగా బ్లాకులో రు. 32 లకు కొనాల్సిన దుస్థితి ఏర్పడింది.

వరి పంటకు తెగుళ్ళు విపరీతంగా సోకాయి. రైతులు పలహారం కొరకు ఆఫీసుకు రావటం, ఆఫీసుగారు లేకపోవటం, వ్యర్థంగా తిరిగి పోవటం కూడా జరుగుతూవుంది. రైతుల ఇబ్బందులను గమనించి ప్రభుత్వం తక్షణం తగు చర్యలు తీసుకోవటం అవసరం.

జిల్లా ప్రెస్ వర్కర్స్ యూనియన్ మహాసభ సన్నాహాలు

తూర్పు గోదావరి జిల్లాలో

రాజమండ్రి, నవంబర్ 18

తూర్పు గోదావరి జిల్లా ప్రెస్ వర్కర్స్ యూనియన్ 15వ వార్షిక మహాసభను నవంబరు 30వ తేదీన విశ్వహిందూదానికి ఆహ్వానించినట్లు తెలియజేస్తున్నారు.

ప్రజాభిప్రాయాలు-విమర్శలు

"ప్రస్తుత సంక్షోభంలో విశాలాంధ్ర కోరుకుంటే అని సిండికేట్ ముఠా పార్లమెంటు సభ్యుల సమావేశంలో శ్రీ పాటిల్ అన్నాడు.

విశాలాంధ్ర విలీనపరిచి విలువైన నిరికే వాళ్లెవరో దీనిని నిశ్చయంగా చెబుతాయి.

ఈ సమావేశంలోనే శ్రీమతి ఇందిరాగాంధీని పడగొట్టడం తమ లక్ష్యం కాదన్నారు శ్రీ పాటిల్. కాని అదే సమావేశంలో తమ ముఠా పార్లమెంటు సభ్యురాలు నాయకురాలు ఎన్నికైన రామనుజాగ్ సింగ్ మాట్లాడుతూ ఇందిరాగాంధి ప్రతిష్ఠాన్ని నాశనం చేయడమే తమ లక్ష్యంగా ప్రకటించారు.

శ్రీ పాటిల్, శ్రీ రామనుజాగ్ సింగ్ లలో సభ్యుని చెబుతున్నది ఎవరు? ఈ సంక్షోభంలో నిజాన్ని బయటపెడుతుంది ఎవరు?

* * *

తృతీయతరపు పూ సంస్థలవాలు అయిన పరిధి హద్దులు. అనేకులు తీరిక పరిస్థితులను సమీక్షించేటప్పుడూ, పట్టణ గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యత్యాసం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకువచ్చటం తన గ్రూపు లక్ష్యంగా శ్రీ రాడ్డియార్ సింగ్ పేర్కొన్నారు. కేంద్ర మంత్రివర్గంలో ఉన్నంతకాలమూ ఈ విషయం గుర్తుకు లేకపోయినా ఇప్పుడైనా గుర్తుకు వచ్చినందుకు సంతోషమే. తమ పిలుపుకి విస్మయంగ

రాజధానిలో 20 వేల మంది నిరుద్యోగ వ్యతిరేక ప్రదర్శన

అఖిలభారత యువజన, విద్యార్థి సమాఖ్యల ఆధ్వర్యాన

న్యూఢిల్లీ, నవంబరు 17

ఉద్యోగఅవకాశాలు కల్పించాలని, లేదా నిరుద్యోగ భృతి యివ్వాలని డిమాండ్‌చేస్తూ దాదాపు 20,000 మంది విద్యార్థులు, యువజనులు నేడు పార్లమెంటు ముందు నిరుద్యోగ వ్యతిరేక ప్రదర్శన జరిపారు.

భూసంస్కరణలు అమలు జరపాలని, లాభకరాణాలను రద్దుచేయాలని డిమాండ్ చేసే బ్యానర్లను ధరించిన ప్రదర్శనలు రామారావు నగర వీధులగుండా ఉరేగింపుగా పార్లమెంటు భవనం వద్దకు చేరుకున్నాయి.

తంజావూరు గార్డెన్సునుండి బోట్‌క్లబ్ లాన్స్‌వరకు వున్న రోడ్డుమీద మార్గం గుండా ప్రదర్శనలు ప్రశాంతంగా జరిగాయి. అనీమకుపోయే వేలాది మంది ఉద్యోగుల యితర ప్రజల ప్రదర్శనను ఎంతో ఆసక్తితో తిలకించారు.

ఈ ప్రయోజనమైన ప్రదర్శన అఖిలభారత యువజన సమాఖ్య, అఖిలభారత విద్యార్థి సమాఖ్యల ఆధ్వర్యాన జరిగింది.

కాంగ్రెస్‌లోని సిండికేటు, జనసంఘ్, యితర అభివృద్ధి నిరోధక శక్తులను వ్యతిరేకంగా పోరాటాన్ని జరిపే శక్తులను మద్దతును తెలియచేస్తూ ప్రదర్శనలు నినాదాలు చేశారు. బ్రిటిష్‌ప్రభుత్వానికి కంపెనీ చేస్తున్న ఇండియాగాంధీ వ్యతిరేక ప్రచారాన్ని ఖండిస్తూ కూడ్రదర కరపత్రాలు పంచారు.

పార్లమెంటుకు రేపు 10 లక్షల యువజనుల, విద్యార్థుల సంతకాలతో కోర్కెల పత్రాన్ని సమర్పించటం జరుగుతుందని విద్యార్థి సమాఖ్య ప్రతినిధి తెలియచేశారు.

తంజావూరు గార్డెన్స్‌నుండి పార్లమెంటు వరకు ప్రదర్శన పార్లమెంటు భవనానికి 2 ఫర్లాంగుల దూరంలో వున్న బోట్ క్లబ్‌వద్దకు చేరుకోవటంతో పోలీసులు ప్రదర్శనలను విషాలను వున్నదున్నట్లుగా అడ్డగించారు.

బోట్‌క్లబ్‌లాన్స్‌లో జరిగిన బహిరంగసభలో ప్రెసిడియమ్‌ని నాయకులు. విద్యార్థి నాయకులు ప్రసంగించారు.

అంతకుముందు పార్లమెంటు సభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ, లోక్‌సభ స్పీకర్ శ్రీ థిల్లాన్‌కు కోర్కెల పత్రాన్ని సమర్పించారు.

విద్యార్థి సంక్షేమ బోర్డు ఏర్పాటు

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 17

విద్యార్థి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు ఏపనూని విద్యాశాఖ మంత్రి శ్రీ వి. వి. నరసింహారావు నేడిక్కడ జరిగిన పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధినుండి రు. 50 లక్షలతో విద్యార్థి సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయ యత్నం జరుగుతుందని ఆయన అన్నారు.

సౌకర్యాల కొరత, సరైన వాతావరణం లేకపోవటం విద్యార్థులలో అసంతృప్తి, క్రమశిక్షణా రాహిత్యం పెరగటానికి కారణమని శ్రీ నరసింహారావు అన్నారు. వీటిని విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలద్వారా నిర్మూలించారు.

అవసరమున్నచోట్ల జూనియర్ కాలేజీలను అనుబంధంగా హాస్టళ్లను ఏర్పాటు చేయటం బోర్డు లక్ష్యాలో ఒకటి అని వైకల్యం పొందిన విద్యార్థులకు బోర్డు ఆర్థిక సహాయాన్ని చేస్తుంది.

సంవత్సరానికి 3, 4 లాటరీలను నిర్వహించటం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి ఉపాధ్యక్షులైన శ్రీ నరసింహారావు అన్నారు. ప్రతి లాటరీద్వారానికి సేకరణ 20 నుండి 25 లక్షల వరకు సేకరించటం జరుగుతుందని అన్నారు.

తుఫాను నష్టాలపై కె. యల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 17

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాజిల్లాలలో సంభవించిన తుఫాను వల్ల 181 మంది మరణించారని, రు. 118 కోట్ల నష్టం వాటిల్లినదని కేంద్ర నీటిపారుదల, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ కె. యల్. రావు నేడు రాజ్యసభలో తెలియచేశారు.

కేంద్ర నిపుణులు త్వరలో తుఫానువల్ల దెబ్బతిన్న ప్రాంతాలను పర్యటించి నష్టంపరిహారం కేంద్రం చేయవలసిన సహాయాన్ని గూర్చి అంచనాలు వేస్తారని ఆయనన్నారు.

స్వతంత్రపార్టీకి చెందిన శ్రీ లోకనాథ మిశ్రా మరి కొందరు వ్యక్తులు ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి ఆయన జవాబిస్తూ, ఏగోళుమ్మంలో వచ్చే నెలలోపల పనిచేయనున్న 'రాడార్' వలన తుఫాను సూచనలు మరింత స్పష్టంగా తెలియగలవన్నారు.

రాడార్ లేనందువలనను తుఫాను ఏ ప్రాంతాలలో ఎక్కువగా వుంటుందో వాతావరణ పరిశోధన శాఖవారు స్పష్టంగా తెలియజెయలేక పోతున్నారని ఆయన తెలియజేశారు.

పనిచేస్తున్నంతలోగాని, అనమీన సాంతంలోగాని మరో రాడార్‌ను ఏర్పాటు చేయాలని తాను సూచించానని శ్రీ రావు చెప్పారు.

తుఫాను సంభవించే ప్రాంతాలలో వెనువెంటనే ఓడల ప్రయోజనాలవారు మరిన్ని జాగ్రత్తలను తీసుకోవలసిన అవసరాలను గూర్చి ప్రజలకు, తెలియచేయటానికి కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం చేయటానికి తగిన ఏర్పాట్లను తాను చూచించానని చెప్పారు.

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో తుఫాను నష్టం వినియోగపుకు రాష్ట్రప్రభుత్వం ప్రణాళిక వెంటనే సహాయం చేయవలసిన్నట్లు శ్రీ మిశ్రా ఆశాభావం వ్యక్తం చేశారు.

గంటకు 110 కిలోమీటర్లకుండి 180 కిలోమీటర్ల ప్రచండ వేగంతో, 800 కిలోమీటర్ల న్యాయంగల తుఫాను ఉధృతి గోదావరి, గుంటూరుజిల్లాలలో వినాశకరమైన నష్టం కలగచేసినదని అయన అన్నారు. ఒక్క కృష్ణాజిల్లాలోనే 84 మంది చనిపోయారని ఆయన చెప్పారు.



ఉద్యోగాలు ఇవ్వకపోగా, ప్రభుత్వం దరఖాస్తు ఖర్చులను మాత్రం పెంచుతున్నది — వార్త

ఆర్.టి.సి. కార్మికుల నిరాహారదీక్ష

జగ్గయ్యపేట, నవంబరు 17

ఎ. పి. యస్. ఆర్. టి సి ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణా ప్రాంతి ఆధ్వర్యాన, కార్మికుల కోర్కెల పరిష్కారానికి జగ్గయ్యపేట బస్ డిపోవద్ద నేటి ఉదయం నిరాహారదీక్షలు ప్రారంభించారు.

1. ఆర్. నాగేశ్వరరావు. (2) యం. యస్. ఆర్. మోహనరావు (3) పి నాగేశ్వరరావు, (4) యస్. భుజన్యు. (5) ఆర్. జి. కృష్ణమ్యు. (6) టి. వి ప్రసాదరావు.

తిరువూరు

(1) పి. వెంకయ్య. (2) జి. శేషగిరిరావు. (3) జి వి అప్పారావు. (4) డి.వెంకయ్య. (5) ఎస్. కె నజీర్.

ఈ నిరాహారవ్రతంలను పట్టణ కమ్యూనిస్టు కమిటి కార్యదర్శి శ్రీ వి. జగన్నాధాచార్యులు. స్థానిక న్యాయవాది యస్. రామచంద్రరావుగారలు పరామర్శించారు.

నూజివీడు

శ్రీయుతులు యస్.రామారావు వి.నరసింహారావు, పేర్ మస్తాన్‌గార్లు దీక్షలో పాల్గొన్నారు గుడివాడ, బందరు డిపోలలో కూడా నిరాహారదీక్ష ప్రారంభమవుతుంది. అన్ని డిపోలలోను ప్రదర్శనలు జరిగాయి.

ఈ రోజు ఒంటి గంటకు బ్రాంచి ఆఫీసు ముందు కార్యక్రమం జరిగింది. కృష్ణమోహన్, ప్రాంతి కౌన్సిల్ మెంబరైన శ్రీ నరసింహారావు, బస్ అండ్ వాచ్ నెహరూ ఆఫీసర్లను కలుసుకొని, బస్ అండ్ వాచ్ వారు ఇతర సెక్షన్‌లలోకి చూపులు కోడలా పెట్టుకున్న అప్లికేషన్స్ గురించి, వారితో ఎ. యస్. ఐ పోస్టులకు యీ మధ్య జరిగిన ఎస్. ఎస్. ఎల్. సి. పాసైన, ఆలాంటి వారే అప్లికేషన్స్ పెట్టుకోవాలని కాన్సెలేషన్ వచ్చిన సర్క్యులర్ రద్దుచేసుకుని, వారివర్తనే అనుసరించాలని కోరారు. అందుపై సెక్యూరిటీ ఆఫీసరు హైదరాబాద్ వెళ్ళి సూచనముగా సర్క్యులర్‌ను రిలాక్స్ చేసి ప్రయత్నం చేస్తారని, మూడు జతల యూనిఫారములు, 2 జతల బట్టలు వున్న ఆర్డర్‌ను వెంటనే అమలు జరుపుతానని హామీ యిచ్చారు.

రాష్ట్రంలో మరో రెండు మైక్రోవేవ్ లైన్ల ఏర్పాటు

హైదరాబాద్, నవంబరు 17

రు. 54.50 లక్షల ఖర్చుతో ఆంధ్రప్రదేశ్‌లో మరి రెండు మైక్రోవేవ్ లైన్లను నాణ్యత ప్రణాళికలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ తంతి తపాలాశాఖ ప్రకటించింది.

హైదరాబాద్, వరంగల్లుల మధ్య ఒకటి, తెనాలి, గుంటూరు, విజయవాడలను కలుపుతూ మరొకటి ఏర్పాటు చేయటం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ వి. పి కాంతికర్ నేడు పత్రికా విలేకరులకు తెలియజేశారు.

హైదరాబాద్ - విజయవాడ పోయాక్షిల్ కేబుల్ లైనును మద్రాసు - కలకత్తా సర్క్యూట్‌లో కలపటం జరుగుతుంది. ఇందుకు సంబంధించిన కార్యక్రమం ప్రారంభించబడింది ఇందుకు అవసరమైన భూమిలో 60 నుండి 61 శాతం వరకు సేకరించటం జరిగిందని ఆయన తెలియజేశారు.

హైదరాబాద్ - బొంబాయిలకు నవరత్న ఆటోమాటిక్ టెలిఫోను సంబంధాలను నాణ్యత ప్రణాళికలో ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు.

పోలీసు కాల్పులలో ఇద్దరి మృతి

కలకత్తా, నవంబరు 17

కొంతమంది ప్రజలను చెదరగొట్టటానికి నేడిక్కడ పోలీసులు జరిపిన కాల్పులలో ఇద్దరు వ్యక్తులు మరణించారు.

వేడుమెంట్సుపేట దిక్కులు అమ్ముతున్న ఒక వ్యాపారస్థులపై అల్లరిమూకలు దాడి చేయటానికి పోలీసులు ప్రయత్నించగా సంతపర జరిగింది పోలీసులు కాల్పులు జరపకముందు లాఠీచార్జీని కూడ జరిపారు. దాడిలో కొందరికి గాయాలు తగిలాయి. ఈ ఘటనలో 12 మంది వ్యక్తులు మృతి చెందారు. డిప్యూటీ కమిషనర్, అడిషనల్ కమిషనర్ కూడా ఈ సంఘర్షణలో గాయపడ్డారు.

నాగిరెడ్డి హెచ్ యస్ కార్పస్ పిటిషన్‌కు హైకోర్టు అనుమతి

హైదరాబాద్, నవంబరు 17

విప్లవ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి పెట్టిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి అనుమతించింది.

ప్రెసిడెన్సీ డిటెన్షన్ చట్టం క్రింద తనను డిటెన్షన్‌లో వుంచటాన్ని సవాల్ చేస్తూ శ్రీ నాగిరెడ్డి ఈ పిటిషన్‌ను పెట్టుకున్నారు.

పట్టీ పోయినారంటూ శ్రీ నాగిరెడ్డిని కోర్టు ముందు హాజరు పరచాలని కోర్టు ఆదేశించింది.

శ్రీ నాగిరెడ్డి జూలై 6 వ తేదీన అనంతపురంలో అరెస్టుచేయబడ్డారు. తరువాత డిటెన్షన్ పిట్టుబడ్డారు. న్యాయవాదులు అని ప్రేగిరెడ్డి ఎన పిటిషన్‌లో పేర్కొన్నారు. డిటెన్షన్‌లో పెట్టబడినవారికి పేర్కొన్న కారణాలు అసంగతంగా వున్నాయని అయన అన్నారు.

ఉప రాష్ట్రపతిచే తుఫాను బాధితులకు మొయ్యి రూపాయలు

హైదరాబాద్, నవంబరు 17

ఆంధ్రప్రదేశ్ తుఫాను బాధితులకు సహాయార్థంగా ఉప రాష్ట్రపతి శ్రీ జి. యస్. ఎల్ మొయ్యి రూపాయల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డికి అందించారు.

న్యూఢిల్లీలో భారతీయ మజ్దూర్ సంఘం ప్రదర్శన

న్యూఢిల్లీ, నవంబరు 18

భారతీయ మజ్దూర్‌సంఘం ఆధ్వర్యాన నిన్న ఢిల్లీలో ప్రదర్శన జరిగింది. ప్రదర్శనకు బోట్‌క్లబ్ దైదారంలో సమావేశమయ్యాయి. భారతీయ కార్మికవర్గ డిమాండ్ల పత్రాన్ని రాష్ట్రపతికి అందచేసేందుకు ఈ ప్రదర్శన జరిగింది.

రాష్ట్రపతి ప్రస్తుతం దక్షిణ ఇండియా పర్యటనలో వున్నందున. నవంబరు 21 వ తేదీన రాష్ట్రపతికి వచ్చిన వెంటనే డిమాండ్ల పత్రాన్ని అందచేయటం జరుగుతుంది.

ప్రదర్శన భారత ప్రభుత్వ ప్రణాళికా సంఘం వద్దనుండి చేయబడుతున్నదని బోర్డ్‌క్లబ్ దైదారానికి చేరుకుని ప్రదర్శనను లోక్ నాయక్ మజ్దూర్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డి. పి తెంగడి నాయకత్వం వహించారు.

సరైనవారికి రాజకీయ అధికారం యివ్వకపోతే ప్రమాదం : బాద్షాఖాన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 17

సరియైన పంథాలో ప్రవర్తించేవారికి ప్రజలు రాజకీయ అధికారం కల్పించకపోతే భారతదేశం వినాశనాన్ని ఎదుర్కోవలసి వస్తుంది" అని ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ నేడిక్కడ హెచ్చరించారు.

ప్రజా సేవా సంస్థ వార్షిక ఉత్సవాల సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ హెచ్చరిక చేశారు.

నాయకులను అధికారంలో వుండటానికైనా లేదా త్రోసివేయడానికైనా తమకు బలం పెంచుకోవటం విషయం ప్రజలు తెలుసుకోవటం స్వార్థంతో భారతీయ నాయకులు యింతవరకూ నిరోధించగలిగారని, యిది విచారకరమని అన్నారు.

ప్రజల విశ్వాసం చూరగొన్న గౌరవనీయులైన విశ్వాసపాత్రులు, నేనూ వంటి వారికి అధికారం యిస్తే దేశ సమస్యను పరిష్కారం చేయగలుతుందని అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"స్వాతంత్ర్యం సిద్ధించి 22 సంవత్సరాలు గడిచినా భారత ప్రజలు తమ జీవితాలను మెరుగుపరచుకోలేక పోయారు.

ధర్మ బద్ధ అభివృద్ధి చెందింది. అయితే దాని మొత్తం యిక్కడి నివసించలేదు. దేశ ప్రజలు గ్రామాలలో నివసిస్తున్నారు ఈ గ్రామాలు, బ్రిటిష్ పాలనలో పూర్తిగా విస్మరించబడి, దారిద్ర్యంతో అభివృద్ధి లేక కొట్టుమిట్టాడుతున్నాయి. తమ జీవితాన్ని సౌకర్యవంతంగా, బాగా పోషకంగా, హాయిగా, మతద్వేషాలు లేకుండా చేసుకునేటానికి వీలుగా దేశాన్ని విడిచి అభివృద్ధిచేయండి. విముక్తి చేసుకునేటానికి ప్రజలు పోరాడారు. ఇప్పుడు పరిస్థితి మారలేదు. అయినా యింకా పరిస్థితి మారలేదు.

స్వతంత్రపార్టీ, జనసంఘాలతో సిండికేట్‌కు మద్దతు

శ్రీమతి ఇందిరాగాంధీ విమర్శ

న్యూఢిల్లీ నవంబరు 17

కాంగ్రెసుపార్టీ ప్రకటించిన విధానాలు, కార్యక్రమాలను వ్యతిరేకంగా శ్రీ నిజలింగప్ప అనుచరులైన కాంగ్రెసువాదులు స్వతంత్ర పార్టీ, జనసంఘంతో ఇప్పుడు బహిరంగంగా చేతులు కలిపారని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు విమర్శించారు.

బస్సులు, లుమ్మలు, కెంగేలు, వివిధ మార్గాలు వాహనాలలో నేలాడి ప్రజలు రండీషన్ సమస్యపై తమ అభిప్రాయాలను ప్రజలకి వివరించడానికి బయల్దేరుతున్నట్లు ఆమె ప్రకటించారు. పి.సి.సి. సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాలు తాము కట్టుబడి వున్నామని చెప్పారు.

దేశ ప్రజల ఆకాంక్షలు, భావాలకు వ్యతిరేకంగా శ్రీ నిజలింగప్ప, ఆయన అనుచరులు ప్రవర్తిస్తున్నారని ఆమె విమర్శించారు. శ్రీ నిజలింగప్ప, ఆయన అనుచరులు జనసంఘ్, స్వతంత్రపార్టీలతో చేతులు కలుపుతున్నారని తాను చెప్పినప్పుడు, వారు దానిని ఖండించారని, కాని ప్రస్తుతం ఎవరు ఎవరికి మద్దతు ఇస్తున్నారో వెల్లడవుతూందని ఆమె అన్నారు.

ప్రశ్నోత్తరాల సమయంలో తీవ్రవాదోపవాదాలు

న్యూఢిల్లీ, నవంబరు 17

లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయం తీవ్రమైన అర్థవంతమైనది. వాదోపవాదాలతో గూడిన ఉద్రిక్త వాతావరణంలో ప్రారంభమయింది.

ప్రశ్నోత్తరాల సమయంలో 20 ప్రశ్నలను గూర్చి చర్చించవలసి వుండగా కేవలం రెండు ప్రశ్నలు మాత్రం చర్చించబడ్డాయి. ఈ రెండు ప్రశ్నలు చర్చించటానికి 40 నిమిషాలు పట్టింది.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ మీనాక్షీ మోడీ ఒక అనుబంధ ప్రశ్న వేయటానికి ప్రయత్నించగా, అందుకు అనుమతి ఇవ్వబడ్డ ప్రధానమంత్రి స్పీకర్‌ను కోరటంతో తీవ్రమైన గందరగోళం చెలరేగింది కొంతమంది ప్రతిపక్ష సభ్యులు ఉపన్యసిస్తున్నప్పుడు 'ఇది పార్లమెంటుగాని. ఏ. ఐ. సి. సి. సమావేశం గాదు'ని బిగ్గరగా కేకలు వేశారు. 'మంత్రులను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు లభించాలి' అని వారు కేకలువేశారు.

ఇదివరకు శ్రీ నెహ్రూ ఇచ్చిన ఆదేశానికి వ్యతిరేకంగా వ్యవసాయశాఖ మంత్రి 'నూతన కృషిక్ సమూహ్' కార్యాలయాలకు అధ్యక్షుడుగా పనిచేయటాన్ని శ్రీ మోడీ ప్రశ్నించారు. సమాజ్‌వాదీ ఇనకంటూను ఇకాయిదా చెల్లించబడ్డాయా అని శ్రీ మోడీ ప్రశ్నించారు.

రంగంలో శ్రీమతి ఇందిరాగాంధి జోక్యం చేసుకుని తీవ్రప్రశ్న అడ్డ సమాధానం చెప్పవలసిన అవసరం మంత్రికి లేదని. దీనికి అనుమతి ఇవ్వగూడదని స్పీకర్‌ను కోరారు.

'భారత కృషిక్ సమూహ్' కార్యకలాపాలను సమర్థిస్తూ ఒక మాజీ అర్థిక మంత్రి శ్రీ నెహ్రూ వ్రాశారు. ఏ మంత్రిమండలంలో సంస్థతో సంబంధాలు పెట్టుకోగూడదని సూచించలేదా అని శ్రీ మోడీ తిరిగి ప్రశ్నించారు.

'సమాజ్ వేదికే అధ్యక్షంగా గరిగిన సంస్థలను ఈ నిబంధనలు వర్తించవని ప్రతిపక్షం వారి సమ్మేళనం మధ్య ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ అనాదిచ్చారు.

కందుకూరు కాలేజి విద్యార్థుల సమ్మె

కందుకూరు, నవంబరు 18

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డిగ్రీ కాలేజ్లో కొత్తగా ప్రవేశపెట్టిన పరీక్ష విధానాన్ని మార్చాలని, ఇంటర్‌మీడియట్ సిలబస్ తగ్గించాలని డిమాండ్‌చేస్తూ తమిళ 17 నుండి కందుకూరు కాలేజి విద్యార్థులు సమ్మెలో పాల్గొన్నారు.

26 నుండి సమ్మెలో శ్రీ ఆర్. వెంకయ్య అధ్యక్షులుగా, శ్రీ పి. వెంకటేశ్వర్లు కార్యదర్శిగా నాయకత్వం వహించారు. కాలేజీ అధ్యక్షులు, ప్రిన్సిపాల్ సమ్మెను విరమించుకోవలసిందిగా విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

తమకు, కర్నూలు, ప్రొద్దుటూరు, గూడూరు వెంకటగిరి, కావలి పట్టణాలలోనూ నెల్లూరు వి. ఆర్. కాలేజీలో హాజరవుతున్నారు. సమ్మె సందర్భంగా 15 వ తేదీనుండి 23 వ తేదీవరకు కాలేజీ అధికారులు సెలవు ప్రకటించారు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి దినగండం!

లక్నో, అక్టోబరు 18

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రెండుగా, తత్వంలోనుండి ఇతరపక్షాలు, కేంద్రంలో వాటు, రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఉన్నారు కుదిపివేయాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా పిన్న ఇక్కడ చెప్పారు.

మొన్న ఢిల్లీలో జరిగిన సిండికేట్ కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో పాల్గొని తిరిగి వచ్చిన తరువాత ఎవరితో మాట్లాడుతూ శ్రీ గుప్తా పై విధంగా అన్నారు.

ఆయన ప్రభుత్వ సుస్థిరతను గురించి ఒక విలేకరి ప్రశ్నించగా, ఢిల్లీ సమావేశాలు ప్రధానమంత్రి తప్పించుకోలేక పోయారని, ఢిల్లీలో మైనారిటీగానే తన ప్రభుత్వం నిలిచేస్తుందని తాను అభివాదం చేస్తున్నానని శ్రీ సి. బి గుప్తా చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని బలపరిచే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి, ఆయన సహచరులు పార్టీనుండి వెళ్ళిపోయినా, రాష్ట్రీయసమితి కోవలకుంటల మరియు తాను ప్రభుత్వాన్ని నిర్వహిస్తానని మరో ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

వాతావరణాన్ని మెరుగుపరచడానికి, ప్రధానిని బహిష్కరించిన నిర్ణయాన్ని ఉప సంహరించుకోవడం అవసరమని, మొత్తం సమస్య అంతటినీ ప్రధాంతంగా చర్చించడానికి ఇదుగుపెల నాయకులు అంగీకరిస్తే అది స్వాగతించ అయన అన్నారు.

కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయాలను ఉప సంహరించుకోవాలని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం తీర్మానించడం మరునాడే దాని ప్రభుత్వాలు చేశారన్నారు.

తెలుగు వర్గాలు దగ్గరయ్యే అవకాశాలు వున్నట్లు ఇలా మీరు భావిస్తున్నారా? అని ప్రశ్నించగా అలా జరగాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు.

ప్రధానమంత్రితో మణిపూర్ యువజన బృందం భేటీ

న్యూఢిల్లీ, నవంబరు 18

నలుగురు సభ్యులుగల మణిపూర్ యువజన బృందం నేటి ఉదయం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నది.

సెప్టెంబరు 23 న ఇంఫాల్‌లో జరిగిన సంఘటనలపై న్యాయవిచారణ జరిపించవలసిందిగా ప్రధానికి అందజేసిన మెమోరాండంలో ఈ బృందం డిమాండు చేసింది. సెప్టెంబరు 23 న ఇంఫాల్‌లోని పోలో మైదానంలో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి ప్రసంగిస్తుండగా సంభవించిన అల్లర్ల సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మరణించిన విషయం పాఠకులకు విదితమే.

ఇంఫాల్ సమస్యపట్ల కేంద్ర ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ప్రధాని వారికి హామీ యిచ్చారు.

మణిపూర్ రాష్ట్రానికి పూర్ణ రాష్ట్ర ప్రతిపత్తి యివ్వాలని, రాష్ట్రాన్ని పార్లమెంటరీకరణ చేయాలని బృందం కోరింది. అరెస్టయిన విద్యార్థులను విడుదల చేయవలసిందిగా కోరింది.

కాంగ్రెసు వాదులకు జగజీవన్‌రామ్ పిలుపు

న్యూఢిల్లీ, నవంబరు 18

రాజీపడిపోకుండా ముందుసిపోవాలని అందరూ విశ్వాసం సాధించాలని ఉపప్రధాని కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగజీవన్ రామ్ తమ పార్టీ సభ్యులను విజ్ఞప్తిచేశారు.

ఢిల్లీ ఎ. ఐ. సి. సి. సంబంధంగా ప్రధాన కార్యదర్శి కామరాజ్‌తో రాసిన వ్యాసంలో ఆయన ఈ హెచ్చరిక చేశారు.

కాంగ్రెసు నుండి వీరోయిజం మైనారిటీగా వున్న వర్గంవుట్టి దురభిప్రాయంతో లేనప్పటికీ, గతంలో వారితో కలిసి పనిచేసిన పనులను స్మరణకు తెచ్చుకుంటున్నామనీ మనలో కలిసిపోవాల్సిందిగా మనోభావాలు కోరుతున్నాయని ఆయన అన్నారు.

మనకంటే మహత్తర సోషలిస్టు లక్ష్యాల సాధనే వారి లక్ష్యాలైన పక్షంలో వారు దూరంగా వుండిపోవలసిన కారణమేమీ లేదని అన్నారు.

A WINDOW ON THE SOVIET UNION

SUBSCRIPTION CAMPAIGN

GIFT
12-sheet multi-coloured Calendar 1970. 2 year and 3 year subscribers will receive in addition Calendar for 1971 and 1971, 1972 respectively. Calendars limited, subscribe early to avoid disappointment.

FOR NON-RECEIPT OF MAGAZINES OR ANY DISCREPANCY OR CHANGE OF ADDRESS WRITE TO THE AGENT CONCERNED

SOVIET UNION
MOSCOW NEWS
Culture and LIFE
SOVIET WOMAN
New TIMES
INTERNATIONAL AFFAIRS
Soviet Film
SOVIET LITERATURE
SPORT USSR
Sputnik
XX Century and World Peace

Illustrated Monthly
1-Year 7.00 | 2-Year 11.00 | 3-Year 14.00
Weekly News magazine
1-Year 4.50 | 2-Year 7.00 | 3-Year 9.00
Cultural Monthly
1-Year 7.00 | 2-Year 11.00 | 3-Year 14.00
Monthly Magazine
1-Year 5.00 | 2-Year 7.00 | 3-Year 10.00
Political Weekly
1-Year 6.00 | 2-Year 9.00 | 3-Year 12.00
Foreign Affairs Monthly
1-Year 7.00 | 2-Year 11.00 | 3-Year 14.00
Screen Monthly
1-Year 8.00 | 2-Year 12.00 | 3-Year 16.00
Literary Monthly
1-Year 7.00 | 2-Year 11.00 | 3-Year 14.00
Sports Monthly
1-Year 4.00 | 2-Year 6.00 | 3-Year 8.00
1-Year 35.00 | 2-Year 50.00 | 3-Year 70.00
1-Year 4.00 | 2-Year 6.00 | 3-Year 8.00

COMPETITION — 1970 — GIFT
Collectors of 50 to 250 subscribers — Russian Wooden Doll
Collectors of 251 to 400 subscribers — Alarm Clock
Collectors of 401 to 800 subscribers — Electric Shaver
Collectors of 801 to 1500 subscribers — Wrist Watch
Collectors of 1501 to 2500 subscribers — Camera
Collectors of above 2500 subscribers — Transistor Radio
FOR TOP COLLECTORS : Ten day's Free Trip to the USSR
All the above collectors will receive, in addition, a Diary for 1970

SUBSCRIBE NOW

ADHARK

Visalaandhra Publishing House, ELURU ROAD CENTRE — VIJAYAWADA.
Visalaandhra Book House, SULTAN BAZAR — HYDERABAD.

డాక్టర్ సుందర్‌పై విచారణ

హైదరాబాద్, నవంబరు 18

బహుమతిగా వచ్చిన గోధుమలను దుర్వినియోగ పరచారని ఆరోపణ మేజిస్ట్రేటు, బాలల యూనివర్సిటీ డైరెక్టర్, డాక్టర్ హెచ్.పి. సుందర్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ దాదాపు పూర్తిఅయింది. వృథా మలోనున్న కాసా అధికారి సాక్ష్యాన్నిమాత్రం విచారించవలసి వుంది.

బీదలకు పంచిపెట్టవలసిన గోధుమలను దుర్వినియోగ పరచారని ఆయనపై ఆరోపణ బడింది.

ముఖ్యమైన ఇటువంటి కేసుపై భువనగిరి మున్సిఫ్ మేజిస్ట్రేటుకోర్టులో విచారణ జరుగుతుంది. ఈ కేసులో శ్రీమతి జమునరిన్సా లేగం, మరి కొంతమందిపై ఆరోపణలు చేయబడ్డాయి.

ఉబ్బసమునకు ఔషధము

రాజస్థాన్‌కు చెందిన ప్రముఖ రాజకీయ, సాంఘిక నాయకులు శ్రీ॥ శ్రీ॥ శ్రీ శంభునాథ్ గారి మనుమడు శ్రీ కేశవ మోహన్‌లాల్‌చే ఉబ్బసపు వ్యాధిని నిర్మూలించే ఔషధము ఉచితముగా పంచిపెట్టబడుతుంది. ఈ ఔషధము శ్రీ శంభునాథ్‌కు ఒక సన్యాసిచే యివ్వబడి. ఆయనచే 40 సం॥లైగా ఉచితముగా పంచిపెట్టబడింది. ఆయన యీ సేవను ప్రభుత్వం గుర్తించి పెన్షన్ ఏర్పాటు చేసింది. కాని యీ సాంఘిక సేవ తన మనుమనికి అప్పగించి ఆయన సన్యాసిగా మారెను. ఇప్పుడు ఆయన మనుమడు యీ సేవను కొనసాగిస్తూ, యీ సేవకు సహాయ సహకారాలు అందించవలసిందిగా ధనికుల్ని కోరుచున్నాడు.

అనేక మంది ఉబ్బసపు వ్యాధిగ్రస్తులు, క్రానిక్ వ్యాధిగ్రస్తులు తన మందును కేవలం మూడు డోసులు తీసుకుని బాగుపడినారు. వ్యాధిగ్రస్తులు ఇంగ్లీషులో వ్రాయండి:

శ్రీ కేశవ మోహన్‌లాల్
5. హరలాల్ దాస్‌లేన్, జోరాబగన్
పార్కు, వెస్ట్ కలకత్తా-6, (ఇండియా).

——మాకు డ్రాయింగ్ లేదు——

వెస్ట్ బెంగాల్ సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్టు 1961 క్రింద రిజిష్టరు కాబడిన బాబా శ్రీ శంభునాథ్ సేవా కేంద్రం వారిచే వ్యాధిగ్రస్తులు, డాక్టర్లు, మెడికల్ ప్రాక్టిషనర్లచే సహాయము పొంది ప్రచురించబడినది.

మహారాజశ్రీ కొవ్వూరు ఎస్టేట్ డిస్ట్రిక్టు-మునిసిఫ్ కోర్టు,
వారి సమక్షమునకు -

O. P. 24/69

పిటిషనర్లు : (1) గ్రంధి సత్యనారాయణ
(2) గ్రంధి సుబ్బారావు
(3) బోనగిరి కోటసర్వపతి
(4) జల్లూరి రాజ్యలక్ష్మి
(5) కొత్త సుబ్బలక్ష్మి
(6) చలంపల్ల చంద్రవతి

రెస్పాండెంటు - Rex

పిటిషనర్లు తరపున
దాఖలు చేసిన పబ్లికేషన్

పశ్చిమ గోదావరిజిల్లా కొవ్వూరు తాలూకా చిక్కాల గ్రామ కాపురస్తులు లేటు గ్రంధి మునెయ్యగారి పేర కొండేటి రామన్న ది. 1.3.1967 సం॥రం తేదీని వ్రాయించి ఇచ్చిన ప్రామిసరీనోటు బాకీ రాబట్టుకొనుటకు Succession Certificate ఇప్పించవలసిందిగా వారి కుమారులు, కుమార్తెలు అయిన పై పిటిషనరులు యీ సంబంధం O. P దాఖలు చేసినారు. ఇందుకు ఎవరికైనా ఆక్షేపణలు వున్న యెడల వాయిదా తేదీ అయిన ది. 6.12.69 వ తేదీ ఉదయం 10 గంటలకు హైకోర్టులో హాజరై తెలియపర్చుకోవలెను.

శ్రీ టి. బి. వి. సదాశివరావు
పిటిషనర్లు తరఫు అడ్వొకేట్.

LATEST CPI PUBLICATION

C.P.(M)'S FIGHT AGAINST UNITED FRONT IN WEST BENGAL

by

Bhavani Sen

Demy 8 vo pp. 20 Price Rs. 0-25.

The newspapers every day give stories of clashes, gheraoing of teachers beating up of trade unionists, attacks on offices of parties of the United Front, arson and murders in the countryside and under the aegis and under the inspiration of the Communist Party (Marxist).

* **Why do they do so?**
* **What is their tactical line?**
* **What do they want to achieve through all these?**

That is what is clearly explained in this short pamphlet

Order from :-

PEOPLE'S PUBLISHING HOUSE (P) Ltd.
Rani Jhansi Road : : New Delhi-55
or
Your local Book shop.

ఆర్. టి. సి. వర్కర్ల ప్రమాదాలపై ఒప్పందం

మేనేజిమెంటు వైఖరిపై యూనియన్ విమర్శ

హైదరాబాద్, నవంబరు 17

మేనేజ్‌మెంటు, యూనియన్ మధ్య ప్రమాదాలకు సంబంధించిన ఒప్పందం కుదరలేదని ఈ నెల 15 వ తేదీన నిజీ బస్‌డిపో ముందు వర్కర్లనుద్దేశిస్తూ ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి ప్రసంగించారు.

ప్రమాదాలకు సంబంధించిన సి. సి. ఎ. నిబంధనను ఆయన విమర్శించారు. 274 వ నిబంధన కండక్టర్లకు ఏ విధంగానూ ఉపయోగపడనీ అందువల్ల దానిని ఉపయోగపడే విధంగా చేయాలని కార్పొరేషన్‌ను ప్రభుత్వాన్నీ ఆయన కోరారు.

వేతనస్కేళ్ళు తదితర ముఖ్యమైన సమస్యలపై యూనియన్ సాధారణ సమితి డిసెంబరు 6, 7 తేదీలలో హనుమకొండలో సమావేశ మౌతుందని ఆయన తెలిపారు.

వేరుగా ఒక అసోసియేషన్ ఏర్పడి అసిస్టెంటు డిపో క్లరికల్ సిబ్బంది తమ యిబ్బందులను తొలగించుకోలేదని అందువల్ల యూనియన్ ద్వారానే కృషి జరుపాలని ఆయన అన్నారు.

వర్కర్లను అభినందిస్తూ పోటీ యూనియన్ల తప్పుడు ప్రచారానికి మోసపోవద్దనీ యూనియన్ వెనుక సమీకృతులై సమస్యలను సాధించుకోవాలని ఆయన కోరారు.

అణ్వాయుధాల పరిమితిపై చర్చలు

అమెరికా - రష్యాల మధ్య ప్రారంభం

మాస్కో, నవంబరు 17

సోవియట్, అమెరికాల మధ్య హెల్సింకిలో ఈ నెల 17 వ తేదీన కీలక అణ్వాయుధాల పరిమితిపై చర్చలు ప్రారంభమైనాయి.

ప్రపంచ భవిష్యత్తుకు అతి ముఖ్యమైన ఈ చర్చలలో నిరాయుధీకరణ విషయంపై అమెరికా వాస్తవంగా అభివృద్ధి సాధించదలచాలని వాంఛించిన పక్షంలో ప్రపంచ పరిణామాలలో పెద్ద మార్పు రాగలదు.

ప్రయోజనకరమైన వరుని ప్రారంభించేందుకు, సంక్షోభాన్ని తొలగించే నిమిత్తం సోవియట్ ప్రతి విషయంలో చొరవ తీసుకునేందుకు సిద్ధంగా వుంది. ఈ చర్చలు ప్రాథమిక స్వభావం కలిగినవై వుంటాయి. మున్ముందు సంప్రదింపులు జరుపుకునేందుకు యివి ప్రాతిపదికగా వుంటాయి.

చర్చలు ప్రారంభమైనందుకు ప్రపంచమంతా హర్షిస్తున్నది. కాని ఈ చర్చలను విఫలం గావించేందుకు అమెరికా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మిసైలీ విధ్వంసక వ్యవస్థ, అణుజలాంతర్గాములు, క్షిపణి వాహక నౌకలు మొదలగు అయుధాలతో అయుధాల పరిమితిని ముందుకు తీసుకు పోయేందుకు చర్చలు విఫలంకావటం వారికి అవసరం. దీని అర్థం లక్షలాది సంఖ్యలో గల అయుధాల ఉత్పత్తిదారులు హెల్సింకి చర్చలను విఫలమొనర్చేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నారు.

ఒక వర్గం ప్రకారం ఈ చర్చలపై నిరాశావాదాన్ని అమెరికాలో ప్రచారం చేస్తున్నారు. సోవియట్ ఉద్దేశాలపై అవిశ్వాసం, అనుమానాలను సృష్టించేందుకు సాధ్యమైన దంతా చేస్తున్నారు.

అమెరికా విదేశాంగ మంత్రి రోజర్స్, సెనెటర్ స్కాట్, వైట్‌హౌస్ సమాచార అధికారి జిగ్లర్ చేస్తున్న వరుసగా పెద్ద స్వభావంగల ప్రకటనలను సోవియట్ వర్గీలకులు బహిర్గతం చేస్తున్నారు.

హెల్సింకి చర్చలను తదితర ప్రాచ్య, పాశ్చాత్య సమస్యలతో ముడిపెట్టరాదని అక్టోబరు 25 న రోజర్స్ అన్నారు. కేవలం నిరాయుధీకరణలో అభివృద్ధి సాధించే ఉద్దేశంతోనే ఈ చర్చలు జరుగుతాయని అన్నారు. చర్చల పరిధిలో, సోవియట్ అమెరికాల యితర సమస్యలు, వియత్నాం, పశ్చిమాసియా సమస్యల పరిష్కారంపై ఆధారపడి వుంటుందని మూడు రోజుల తరువాత వైట్‌హౌస్‌లో సమావేశమైన అనంతరం స్కాట్ ప్రకటించారు.

ఇప్పుడు రోజర్స్ తమ గొంతు మార్చుతున్నారు. సోవియట్ అమెరికాలమధ్య గంభీర సమస్యలు, అభిప్రాయభేదాలు పరిష్కారమైతేనే హెల్సింకి చర్చలు ఫలప్రదమౌతాయని లోగడ చేసిన ప్రకటనకు విరుద్ధమైన ప్రకటన చేశారు.

మొట్టమొదటి యితర వివాదాలన్నీ పరిష్కారం కావాలనే వైఖరి అవలంబిస్తే నిరాయుధీకరణపై జరిగే చర్చలు స్తంభించిపోయి, వల్లమాలిన కావని సోవియట్ భావిస్తున్నది. హెల్సింకి చర్చలను ఏవిధంగా నిర్వహిస్తోందో అవిఅమెరికాపై ఆధారపడివుంది. వారిఉద్దేశమేమిటో తెలియదు. వారిని యుద్ధోన్మాదులు, లేదా శాంతి కాముకులలో ఎవరు ప్రభావితంచేస్తారో తెలియదు. చర్చలు విఫలమైన పక్షంలో మరో సారి మందపాటి మానవాళిని విధ్వంసమొనర్చే అయుధాల పోటీ సృష్టింపబడుతుంది.

స్వతంత్ర సంస్థగా ఐ.ఎన్.టి.యు.సి.

శ్రీ కాళీముఖర్జీ వివరణ

కలకత్తా, నవంబరు 18

ఇంతవరకు కాంగ్రెస్ ట్రేడ్‌యూనియన్ విభాగంగా వుంటున్న ఐ. యన్. టి. యు. సి. యికమీదట, స్వతంత్ర సంస్థగా పనిచేస్తుందని, ప్రధానికి పూర్తిమద్దతు యిస్తుందని ఆ సంస్థ కేంద్ర కార్యవర్గసభ్యులు శ్రీ కాళీముఖర్జీ నిన్న కలకత్తాలో చెప్పారు.

నవంబరు 13న సమావేశమైన కేంద్ర కార్యవర్గం దేశ రాజకీయ పరిస్థితిని గురించి చర్చించిందని ఆయన తెలిపారు.

దేశంలో ప్రజాస్వామ్యం మనగల్గటానికి వీలుగా ప్రజాస్వామిక శక్తుల్ని సమీకరించగల శక్తి ప్రధాని ఇందిరాగాంధీకే కలదని ఆయన అన్నారు.

తంతి-తపాలా శాఖకు రు. 20 లక్షలు నష్టం

హైదరాబాద్, నవంబరు 18

తంతి, తపాలాశాఖ ఆంధ్ర సర్కిల్‌కు తెలంగాణా ఆందోళన పరిణామంగానూ, రెండు తుపానులవల్లనూ, వైద్యదాంగతనం వల్లనూ సంభవించిన నష్టం రు. 20.80 లక్షలకు పైగా వుంటుందని అంచనా వేయడమైనది.

తుపానువల్ల నష్టం రు. 5.53 లక్షలని తెలంగాణా ఆందోళన వలన నష్టం రు. 10.70 లక్షలని. ఆంధ్ర సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ వి. పి. కనెట్‌కార్ విన ఇక్కడ పత్రికాగోష్ఠిలో చెప్పారు. గత ఏప్రిల్ తదుపరి రు. 4.37 లక్షల విలువగల తీగలు అపహరింపబడినవని తెలిపారు.

రెండు తుపానుల వలన మొత్తం 252 ఎక్స్‌ఛేంజీలు నష్టపడ్డాయని, 785 కిలోమీటర్ల పోలువున. ప్రధాన టెలిఫోన్ ట్రంక్ లైనుకు, 113 దూర ప్రాంతపు పబ్లిక్ కాల్ ఆఫీసులు, 8,800 టెలిఫోన్లు చెడిపోయినట్లు తెలిపారు.

నవంబరు 7, 9 తేదీలలో తుపానువలన సామరకోటలో తమ డిపార్టుమెంటు ఉద్యోగి ఒకరు విద్యుద్ఘాతానికి గురైనాడని తెలిపారు.

రేడియో

ఆదివారం నవంబరు 20
శక 1891 ★ కార్తీక 29

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని. వెంకటాద్రిస్వామి కీర్తనలు; 6.40 అం. వా; 6.45 సూక్తి ముక్తావళి; 6.50 పొలం పనులు; 7.00 తె. వా; 7.15 సంగీతశిక్షణ. సీనియర్లకు; 7.30 హై. రిలే; 7.45 సుబ్రహ్మణ్య సంగీత్; 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 అల్లూరి వెంకటశేషయ్య నాదస్వరం; 9.00 ప్రసార సమాప్తి.

11.45 మాధ్యమిక పాఠశాలలకు; 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము; 1.00 సాగి వెంకటేశ్వరరావు; 1.30 ఆం. వా; 1.40 పసిడి పంటలు; 1.50 తె. వా; 2.00 వాతావరణసూచన - ప్రసార సమాప్తి.

సా॥: 5.30 అల్లూరి వెంకట శేషయ్య నాదస్వరం; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా; 6.15 దాశరథి; 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 చిత్రతరంగిణి; 7.00 తె. వా; 7.15 పంట సీమలు; 7.45 లలిత సంగీతము; 8.00 ఉభయ కులలోపరి; 8.15 రేడియో న్యూస్‌రీల్; 8.25 గాననుధ; 8.35 రంగోజీ పార్టు మెంటులో; 8.45 హిం. వా; 9.00 ఆం; వా; 9.15 లలిత సంగీతము; 9.30 డిబేట్; 10.00 సాగి వెంకటేశ్వరరావు; 10.30 ఆం. వా. 10.35 జన గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.35 భక్తిరంజని; 7.00 తె. వా; 7.15 సంగీత మంజరి; 7.30 సంస్కృత పాఠము; 7.45 గాననుధ; 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 వి. వలె; 9.00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

11.45 మాధ్యమిక పాఠశాలలకు; 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము; 1.00 తె. ఎల్. రెడ్డి: వయొలిన్; 1.30 ఆం. వా; 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు. 6.00 ఆం. వా; 6.05 ప్రాంతీయ వార్తలు; 6.15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్ - కడపలమాత్రమే); 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 గ్రామలక్ష్మి; 7.00 తె. వా; 7.15 పురాణ కాలక్షేపం; 7.30 లలిత సంగీతం; 7.45 ప్రసంగం; 8.00 మీరు కోరిన పాటలు; 8.30 పరిపరివిధం; 8.5 జానపద గేయాలు; 8.45 హిం. వా; (కడప - విశాఖపట్టణాలు మాత్రమే); 9.00 ఆం. వా; 9.15 గాననుధ; 9.30 డిబేట్; 10.00 కె ఎల్. రెడ్డి: వయొలిన్; 10.30 ఆం. వా; 10.35 వాతావరణ సూచన, జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)
సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు
శనివారములు మాత్రము
సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

217.4 మీ. (1380 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం. 6.40 ఆం. వా; 6.45 సుగంధసంగీత్, 7.00 మాలినీ రాజూర్‌కర్; 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 కైమ్ హౌస్సేన్: సారంగి; 2.10 ఉ. వా; 2.20 కైమ్ హౌస్సేన్: సారంగి; 2.30 ఉర్దూతర ప్రాథమిక పాఠశాలలకు (ఉర్దూ); 2.50 సుగంధ సంగీత్; 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 కైమ్ హౌస్సేన్: సారంగి; 8.15 రేడియో వార్తావాహిని; 8.25 బేగం అక్తర్; 8.45 హిం. వా; 9.00 చిత్రపట్ సే; 9.15 ఉ. వా; 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.00 మాలిని రాజూర్‌కర్; 10.30 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం. మంగళధ్వని; 7.00 తె. వా; 7.15 సంగీతమంజరి; 7.30 మిత్రరాగమాలిక; 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 సమాప్తి.

211.3 (మీ 1420 కి. సై)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్యసంగీతం; 1.30 ఆం. వా; 1.40 వాద్యగోష్ఠి; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలోసై)

సాయంత్రం; 5.30 పాశ్చాత్యసంగీతం; 6.00 ఆం. వా; 6.05 మానీల సెయిదిగళ్; 6.30 మహిళామండలి - శ్రీం కార్యక్రమం; 7.00 తె. వా; 7.15 సంగీత మంజరి; 7.30 వాద్య సంగీతం; 7.45 చిత్ర గానం; 8.15 రేడియో న్యూస్‌రీల్; 8.25 అంజలి; 8.35 రంగోజీ పార్టు మెంటులో; 8.45 హిం. వా; 9.00 ఆం. వా; 9.15 ఢిల్లీ నుండి రిలే; 9.30 డిబేట్; 10.00 నాటిక - తమిళం; 10.30 ఆం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

వియత్నాంలో అమెరికా రాక్షస కృత్యాలు

"న్యూయార్క్ టైమ్స్" కథనం

న్యూయార్క్, నవంబరు 18

1968 మార్చి 16 న దక్షిణ వియత్నాంలోని అమెరికా దళాధిపతులు 567 మంది స్త్రీలను, పురుషులను, చిన్నపిల్లలను కసాయి వారిలాగా చిత్రహింసచేసి పొట్టన పెట్టుకున్నారు.

ఈ విషయాన్ని న్యూయార్క్ టైమ్స్ పత్రిక మొన్న వ్రాసింది.

చిత్రహింసలపాలైన వీరు అమెరికా సైనికులమీద ఎలాంటి దుర్యోధనుకో లేదనీ, వారిదగ్గర ఆయుధాలుగూడా లేవని యీ పత్రిక వ్రాసింది.

అమెరికా సైనికులు, వియత్నాంగ్ అధీనంలోవున్న గ్రామంలో ప్రవేశించి గ్రామస్థులనందరినీ మూడు ఇండ్ల వద్ద గుమిగూడవలసిందిగా బలవంతం చేశారు.

తరువాత మిగతా ఇండ్లను పేలుడు పదార్థాలతో ప్రేల్చివేశారు. 20 మంది అమెరికా సైనికులు గ్రామస్థులను 567 మంది దండించేశారు.

శవాల ప్రక్కన పడుకొని మనిషోయి నట్లుగా నటించిన కొంతమంది ఆరోగ్య జీవులు యీ హృదయవిదారక సంఘటనను వివరించారు.

పై గ్రామం దక్షిణ వియత్నాంలోని క్వాంటిదాయనగరం సమీపంలో వుంది.

అమెరికా మౌనం

అయితే "న్యూయార్క్ టైమ్స్" పత్రిక బయట పెట్టిన ఈ దారుణ మారణ కాండపై వాషింగ్టన్‌లో అమెరికా అధికారులు యేమీ వ్యాఖ్యానించలేదు.

నిషేధాజ్ఞ చేరు. 7 లక్షల సరుకు స్వాధీనం

హైదరాబాద్, నవంబరు 18

గత అక్టోబరులో నిషేధాజ్ఞ అతిక్రమించిన 45 వేల క్వింటాళ్ళ ఆహారధాన్యాలతో సహా రు. 7.2 లక్షల విలువ గల సరుకు స్వాధీనం చేసుకున్నారని నిషేధాజ్ఞ మూవరింపెండెంటు శ్రీ టి. గుర్నారావు నిన్న తెలియజేశారు.

అంతర్ రాష్ట్రీయ సరిహద్దులలో జరిపిన దాడులలో 215 మంది దొంగ వ్యాపారులను అరెస్టు చేయడం జరిగిందని చెప్పారు. ఈ దాడులలో 66 వాహనాలను, 190 పశువులను నిషేధాజ్ఞ స్వాధీనం చేసుకుంది. ఇప్పుడు జిల్లాలో కిరసనాయిల్‌ను అక్రమంగా అమ్ముతున్న ఒక వ్యక్తిని అరెస్టు చేశామని అతని వద్ద నుండి 6,400 లీటర్ల కిరసనాయిల్‌ను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

అక్టోబరు నెలలో 45 మందిపై కేసులు పెట్టి, వారివద్దనుండి రు. 6,250 లు జరిమానాను వసూలు చేశామన్నారు. ఇదే నెలలో 6 వేల లీటర్ల కిరసనాయిల్‌ను, 120 క్వింటాళ్ళ ఆహారధాన్యాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదని చెప్పారు.

అరెస్టయిన వ్యాపారులలో వట్టిమ గోదావరి, గుంటూరు జిల్లాలకు చెందిన ముగ్గురు నియ్యం మిల్లుయజమానులు, హైదరాబాద్‌కు చెందినబోయవ్యాపారస్తుడువున్నారనిచెప్పారు.

నిముషాలలో మాయమయిన జలుబు!



అమృతాంజనం

ప్రభావంవల్లన్!

జలుబులు, తలనొప్పి, దెబ్బలు, కండరాలనొప్పి—వీటిని చప్పున చల్లగా తగ్గించుతోంది. బాగా ఉన్న బోటు మీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 75 సంవత్సరాలపైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గిర ఉంచుకోండి. అమృతాంజనం అరాచేసే పెద్ద సీసాలలోనూ, చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

AM-5340

అమృతాంజన్ లిమిటెడ్, మదరాసు - బొంబాయి - కలకత్తా - న్యూ ఢిల్లీ - హైదరాబాదు - బెంగళూరు)

"అతి పేదలైనవారు కూడా తమదిగా భావించే భారత దేశాన్ని, ప్రజలలో ఎక్కువ, తక్కువ తరగతులు లేని భారత దేశాన్ని, అన్నివర్గాలవారు పరిపూర్ణమైన సామరస్యంతో జీవించగలిగే భారత దేశాన్ని రూపొందించటానికి నేను కృషి చేస్తాను.. "

తంతి, తపాలా శాఖవారు దేశవ్యాప్తమైన తమ సేవలద్వారా గాంధీజీ కలను నిజంచెయ్యటం మహద్భాగ్యంగా భావిస్తున్నారు.

హెచ్చుతగ్గులు చూడము మేము
చిన్నా పెద్దా భేదమరయము
అందరికీ మా సేవలను ఒకేరీతిగా అందిస్తాం.
తంతి, తపాలా సప్తాహము,
నవంబరు 16-22, 1969
భారత తంతి, తపాలా శాఖ

గాంధీజీ ఈ రీతిని కలగన్నారు



davp 69/336

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : వేమూరి కృష్ణ, మాతృక : స్వతంత్ర అప్లికేషన్స్, విజయవాడ-1